TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 131 ISSUE NO : 131 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శనివారం, అక్టోబర్ 18 2025 Saturday,october,18,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

**తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం**

**2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం**

**భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం**



**వాషింగ్టన్,అక్టోబర్ 17:** ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది.

మిగతా2లో...

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

**ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు**

**భారీగా ఆయుధాలు అప్పగింత**

**వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం**



**రాయపూర్, అక్టోబర్ 17:** మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47

మిగతా2లో...

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

**బిల్లును అడ్డుకోవడంవల్లనే బిసి బంద్**

**బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే**

**దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి**

**బిజెపిని డిమాండ చేసిన డిప్యూటి సిఎం భట్టి**



**ఖమ్మం,అక్టోబర్17:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేష న్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి

మిగతా2లో...

## గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం




## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

**ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు**

**గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా**







### బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

**- ఆర్ . కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్17:**బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించ నున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు

మిగతా2లో...

## ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు

**వందరోజుల ప్రణాళిక అమలుపై సమీక్ష**

**జాలర్లకు మేలు చేసే నిర్ణయాలపై పవన్ ఆరా**



**అమరావతి, అక్టోబర్ 17:** ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.. మత్స్య సంపద పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలపై శుక్రవారం) పవన్ కల్యాణ్

మిగతా2లో...

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

- పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు
- రాష్టానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,అక్టోబర్17:** రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం)తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను

మిగతా2లో...

## పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

**- సీసీఐ ద్వారా క్వింటాల్ పత్తి రూ.8,110కు కొనుగోలు**

**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,అక్టోబర్17:** కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్వింటాల్ పత్తి రూ.8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని.. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో

మిగతా2లో...



## బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ


**- ర్యాలీలో పాల్గొన్న కృష్ణయ్య, కోదండరామ్**

**హైదరాబాద్,అక్టోబర్17:** బీసీ రిజర్వేషన్ల పరిరక్షణెళిధ్యేయంగా ఈనెల 18న తెలంగాణ బంద్‌కు బీసీ సంఘాల ఐకాస పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బంద్‌కు మద్దతుగా అఖిలపక్ష, బీసీ సంఘాలు హైదరాబాద్‌లో ముందస్తు సంఘీభావ ర్యాలీ నిర్వహించాయి. బషీరాబాగ్ కూడలి నుంచి ట్యాంక్ బండ్‌పై ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. బీసీ ఐకాస ఛైర్మన్

మిగతా2లో...

## భూదాన్ భూములపై హైకోర్టు కీలక నిర్ణయం

**- ఐఎఎస్‌లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టివేత**



# గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ-పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు. ఈ తరహా ఆంక్షలపై ఎన్నారైలు మండిపడుతున్నారు.

# లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

(మొదటి పేజీ తరువాయి)

రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

# కోటా కోసం పోరుబాట.. నేడే బీసీల బంద్

- 42% రిజర్వేషన్ సాధనకు 'బంద్ ఫర్ జస్టిస్'
- విజయవంతం చేయాలని బీసీ జేఏసీ పిలుపు
- ఇప్పటికే పార్టీలు, కుల, ప్రజాసంఘాల మద్దతు
- బీసీ కోటా కోసం సీపీఎం రాజ్‌భవన్ ముట్టడి
- బంద్‌కు మద్దతుగా ఆటో ర్యాలీ

హైదరాబాద్, అక్టోబర్17: రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు అంతా సిద్ధమయ్యారు. అఖిలపక్షాలు మద్దతు తెలిపాయి. కుల, ప్రజాసంఘాలు సంఘీభావంగా నిలిచాయి. బంద్ విజయవంతం కోసం ఊరూరా బీసీ ప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. బంద్‌లో పాల్గొనాల్సిందిగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం మరింత ఊపునిచ్చినట్టయింది. దీంతో శనివారం నిర్వహించనున్న బంద్ వాతావరణం శుక్రవారం నుంచే కనిపించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట బీసీ సంఘాల జేఏసీ శనివారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్ పిలుపుతో సకలజనుల మద్దతు వెల్లువెత్తుతున్నది. బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించగా, సుప్రీంకోర్టులో సర్కార్‌కు చుక్కెదురైంది.

## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

## పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

పత్తి సాగు అవుతోందని తెలిపారు. 22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు దళారుల చేతిలో పడి మోస పోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రమంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ఎలాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పదేళ్లలో కనీస మద్దతు ధర వంద శాతం పెరిగిందన్నారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వాలు

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు.

## బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

ఆర్.కృష్ణయ్య, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ ఐకాస వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం

# గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

- 26మంది కొత్త మంత్రుల ప్రమాణం
- క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజాకు చోటు



గాంధీనగర్,అక్టోబర్ 17: గుజరాత్‌లో కేబినేట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులంతా రాజీనామా చేయడంతో శుక్రవారం నూతన క్యాబినెట్ ఏర్పాటు అయింది. గాంధీ నగర్‌లో శుక్రవారం 26 మంది సభ్యుల కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ వీరితో ప్రమాణం చేయించారు. వారిలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా కూడా ఉన్నారు. గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా గుజరాత్ మంత్రులందరూ తమ రాజీనామాలను సమర్పించారు. వ్యవస్థాగత, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో రాష్ట్ర క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలనే ప్రణాళికలో భాగంగా ఈ రాజీనామా ప్రక్రియ చోటుచేసుకున్నట్లు పార్టీ నేతలు మీడియాకు వెల్లడించారు. గుజరాత్ అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 182. నిబంధన ప్రకారం.. మంత్రుల సంఖ్య 27 వరకు ఉండొచ్చు. 1990లో రాజ్‌కోట్‌లో జన్మించిన రివాబా ఆత్మీయా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2016 ఏప్రిల్ 17న భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. 2019లో భాజపాలో చేరారు. 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన ఆమె కమలదళంలో చేరడానికి ముందు 2018లో కర్ణిసేన మహిళా విభాగానికి చీఫ్‌గా వ్యవహరించారు.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

హైదరాబాద్, అక్టోబర్ 17: తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయ స్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్య గోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

## ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

తన క్యాంపు కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), విశాఖపట్నం శాస్త్రవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ చర్చించారు. మత్స్యకారుల్లో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించడానికి గల అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు తమ సమస్యలని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి వందరోజుల ప్రణాళిక చేపట్టారు. ఈ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలని అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం, తదితర అంశాలపై విశాఖపట్నం సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు.

# అటవీ అధికారులపై గిరిజనుల దాడి

భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్17: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బందిపై ఆదివాసీ పోడు రైతులు శుక్రవారం వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాలైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదివాసీ పోడు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో

- సీపీఆర్ అవగాహన కార్యక్రమం



**నమస్తే భారత్:-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో కార్డి యోపల్మనరీ రిసెస్సిటేషన్ (సీపీఆర్)పై పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు శుక్రవారం నాడు మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేసే సిబ్బందికి అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ అత్య వసర పరిస్థితుల్లో ఎవరైనా స్పృహతప్పి శ్వాసతీసుకోడంలో ఇబ్బందిపడే పరిస్థితు లు ఎదురైనప్పుడు గుండె ఊపిరితిత్తుల మధ్యలో రక్తప్రసరణ సరిగా జరిపించేం దుకు, మెదడుకు రక్తప్రసరణ జరిగేలా సీపీఆర్ దోహదపడుతుందని తెలిపారు.ఆకస్మిక గుండెపోటు వచ్చినప్పుడు అత్యవసర వైద్య చికిత్స ద్వారా గుండె తిరిగి కొట్టుకునే వరకు సిపిఆర్, మెదడు, ఇతర అవయవాలకు ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తాన్ని ప్రవహించేలా చేస్తుంది. గుండె ఆగిపోయినప్పుడు శరీరానికి ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తము లభించదు. ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తం లేకపోవడం వల్ల కొన్ని నిమిషాలలో మెదడు దెబ్బతింటుంది. అందువల్ల సిపిఆర్ అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని, ఎలా సిపిఆర్ చేయాలో శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,సూపెర్వైసోర్స్ కృష్ణ, సుదర్శన్, లక్ష్మీకుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది సిరి, ఉపేంద్ర, సతీష్, సాయిశ్రీ, సౌజన్య, అఖిల, సరిత, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంఎస్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం భూదాన్ భూముల వ్యవహారంపై హైకోర్టు తీర్పు



**రంగారెడ్డి జిల్లా** :మహేశ్వరం భూదాన్ భూముల వ్యవహారం పై తెలంగాణ హైకోర్టు తీర్పు కీలక తీర్పు ఇచ్చింది. ల్యాండ్ ను కొనుగోలు చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. సర్వే నెంబర్ 194, 195 భూదాన్ భూమిని అక్రమంగా మ్యుటేషన్ చేసి అన్యాక్రాంతం చేశారంటూ పిటిషనర్ తరపున లాయర్ హైకోర్టు వాదించారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం భూదాన్ భూముల వ్యవహారం పై తెలంగాణ హైకోర్టు తీర్పు కీలక తీర్పు ఇచ్చింది. ల్యాండ్ ను కొనుగోలు చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. సర్వే నెంబర్ 194, 195 భూదాన్ భూమిని అక్రమంగా మ్యుటేషన్ చేసి అన్యాక్రాంతం చేశారంటూ పిటిషనర్ తరపున లాయర్ హైకోర్టు వాదించారు. అయితే పిటిషనర్ వాదనలను ధర్మాసనం ఏకిభవించలేదు. ఈ కేసులో ఇంప్లిడ్ పిటిషన్లు , పిటిషన్లు కూడా హైకోర్టు కొట్టి వేసింది. మరోవైపు భూదాన్ భూముల వ్యవహారంలో ప్రధాన కేసు విచారణ మాత్రం కొనసాగుతూనే ఉంది.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో.. వారు అందులో ప్లాట్లుగా విభజించి.. విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం ప్రస్తుతం హైకోర్టు కోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు.. గతంలో ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు.

# మీ అబ్బాయికి ప్రమాదం జరిగింది'.. రూ.35.23 లక్షలు కాజేసిన కేటుగాళ్లు




కష్టపడి సంపాదించడం చేతగానీ కొందరు ఇతరుల సంపదను దోచుకుంటారు. గతంలో ఇళ్లల్లో, బ్యాంకుల్లో, షాపుల్లోకి వెళ్లి.. విలువైన వస్తువులను చోరీ చేసేవారు. అయితే నేటికాలంలో దొంగతనాల తీరు మారింది. డిజిటల్ యుగం కావడంతో దొంగలు.. సైబర్ కేటుగాళ్ల అవతారం ఎత్తారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాల సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా మన అకౌంట్లను ఖాళీ చేస్తున్నారు. చదువుకున్న వాళ్లు, వృద్ధులు, మహిళలు, యువకులు ఇలా అన్ని వర్గాల వారిని సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు. 'మీ కొడుక్కి ప్రమాదం జరిగిందంటూ' తాజాగా ఓ మహిళ నుంచి లక్షల్లో డబ్బులను సైబర్ నేరగాళ్లు కాజేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే..హైదరాబాద్ నగరంలో 61 ఏళ్ల వృద్ధురాలు నివాసం ఉంటుంది. ఆమె కొడుకు లండన్ నగరంలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో తాజాగా స్టీవ్ అనే వ్యక్తి ఆ పెద్దావిడకు వాట్సాప్ కాల్ చేశాడు. తాను లండన్ లో వైద్యుడిగా పని చేస్తున్నాను అంటూ పరిచయం చేసుకున్నాడు. లండన్ విమానాశ్రయంలో ఆమె కుమారుడికి ప్రమాదంజరిగిందని, తలకు బలమైన గాయమైందని సైబర్ నేరగాళ్లు చెప్పారు. అంతేకాక లగేజ్ మిస్ అవ్వడంతో ఎలాంటి ఐడెంటిటీ లేదని, ఆసుపత్రిలో వైద్యులు చేర్చుకోవట్లేదని చెప్పిన నేరగాళ్లు ఆమెను భయపెట్టారు. దీంతో ఎలాగైనా
తన కుమారుడికి చికిత్స అందించాలని విడతల వారీగా రూ. 35.23లక్షలు వృద్ధురాలుఆ కేటుగాళ్లకు పంపింది. తన కొడుకు ఎలా ఉన్నాడో చూసేందుకు ఫొటో, వీడియో పంపించాలని కోరగా..
కాల్ చేసిన వ్యక్తి అందుకు ఒప్పుకోలేదు.
అనుమానం వచ్చిన బాధితురాలు కుమారుడి నెంబర్ కు కాల్ చేసింది. తాను క్షేమంగా ఉన్నానని, ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పడంతో మోసపోయానని గ్రహించిన వృద్ధురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# వాహన మార్కెట్‌కు కొత్త ఊపు దీపావళి సీజన్‌లో భారీగా పెరగనున్న కొనుగోళ్లు




యావత్ దేశం దీపావళి పండుగకు సిద్ధమైంది. ఈ క్రమంలో వాహన మార్కెట్‌కు భారీగా డిమాండ్ పెరుగుతున్నది. పండుగ సీజన్‌లో పెద్ద సంఖ్యలో జనం కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో గ్రాంట్ థార్న్టన్ ఇండియా నిర్వహించిన ఓ సర్వే నిర్వహించింది. దేశవ్యాప్తంగా 2800 మంది అభిప్రాయాలు సేకరించింది. సర్వే ప్రకారం.. మారుతున్న జీవనశైలి, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, జీఎస్టీ 2.0 వంటి ప్రభుత్వ సంస్కరణలు మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చాయని సర్వే పేర్కొంది. సర్వేలో పాల్గొన్న 41శాతం మంది రాబోయే మూడునాలుగు నెలల్లో కొత్తగా కారును కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లుగా చెప్పారు.72శాతం మంది జీఎస్టీలో మార్పుల నేపథ్యంలో కార్ల కొనుగోలును వాయిదా వేసినట్లు చెప్పారు. గ్రాంట్ థోర్న్టన్ విశ్లేషకుడు సాకేత్ మెహ్రా మాట్లాడుతూ.. ఈ పండగు సీజన్‌లో అమ్మకాలకు అవకాశం మాత్రమే కాదని.. వినియోగదారుల ప్రవర్తనలో మార్పులను ప్రతిబింబిస్తుందన్నారు. వాహనాల కొనుగోలుదారులు భద్రతతో పాటు ప్రీమియం ఫీచర్స్ కోసం అదనంగా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలతో వాహనాల ధరలు తగ్గాయని, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రజలు కార్లను కొనుగోలు చేసే విధానాన్ని పూర్తిగా మార్చివేశాయన్నారు. 38 శాతం మంది వినియోగదారులు హైబ్రిడ్ కార్లను ఇష్టపడుతున్నారని, పెట్రోల్ కార్లు 30 శాతం మంది, ఎలక్ట్రిక్ కార్లకు 21శాతం మంది ప్రాధాన్యం ఇచ్చినట్లుగా సర్వే తెలిపింది.భారత్‌లో యూఎస్‌వీల ఆధిపత్యం కొనసాగిస్తుందని.. 64శాతం మంది యూఎస్‌వీలను కొనుగోలు చేయనున్నట్లుగా సర్వేలో చెప్పారు. మార్కెట్‌లో ఎస్‌యూవీల వాటా 65శాతం ఉంది. ఇది రెండేళ్ల కిందట దాదాపు 50శాతం మాత్రమే ఉంది. 34శాతం మంది కొనుగోలుదారులు భద్రతే అత్యంత ప్రాధాన్యం అంశమని పేర్కొన్నారు. కఠినమైన భద్రతా నిబంధనలు, క్రాష్ టెస్ట్‌పై అవగాహన, అధునాతన సెక్యూరిటీ ఫీచర్స్‌తో కూడిన కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లుగా పేర్కొన్నారు. 35 శాతం కంటే ఎక్కువ మంది హై-ఎండ్ వేరియంట్‌లకు ఎక్కువ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారని సర్వే తెలిపింది. కార్లను కొనుగోలు చేసే ముందు షోరూమ్‌లతో పాటు ఆన్‌లైన్‌లో విస్తృతంగా తెలుసుకుంటున్నారని సర్వే తెలిపింది.52 శాతం మంది ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ నుంచి.. 35 శాతం మంది సోషల్ మీడియా, 23 శాతం మంది కార్ యాప్‌ల ద్వారా సమాచారాన్ని తెలుసుకుంటున్నట్లు చెప్పారు. దీని అర్థం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు కారు కొనుగోలులో తొలి అడుగుగా మారాయని సర్వే అభిప్రాయం వ్యక్తం చేసింది. మార్కెట్‌పై జీఎస్టీ రేట్ల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. చిన్న కార్లపై పన్ను 28 శాతం నుంచి 18 శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే. దాంతో కారు ధరలో దాదాపు రూ.లక్ష వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. దీని ప్రభావం టైర్-2, టైర్-3 నగరాల్లో ఎక్కువగా కనిపిస్తున్నది. ఇక్కడ గతంలో కంటే ఎక్కువ మంది కొత్త కార్ల కొనుగోలు కోసం ప్రయత్నిస్తున్నారు. గత నవరాత్రి సీజన్‌లో వాహనాల రిటైల్ అమ్మకాలు 34శాతం పెరిగిన విషయం తెలిసిందే. ఈ సారి మరింత అమ్మకాలు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు ఆశిస్తున్నాయి.

# అదృష్టాన్ని తెచ్చే ధంతేరస్.. బంగారంతోపాటూ ఇవి కూడా కొనుగోలు చేయొచ్చు..



ధంతేరస్ దీపావళి పండుగకు ముందు త్రయోదశి నాడు వస్తుంది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు ధంతేరస్ పర్వదినం జరుపుకుంటారు. అందుకే ధంతేరస్‌ను ధనత్రయోదశి అని కూడా పిలుస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 18న ధంతేరస్ వచ్చింది. ధంతేరస్‌తోనే దీపావళి పండుగ వేడుకలు మొదలవుతాయి. ఐదు రోజుల పాటు సాగుతాయి.
అంతేకాదు.. దీపావళికి ముందు వచ్చే ఈ త్రయోదశిని ధంతేరస్.. ధన త్రయోదశి.. చోటీ దీపావళి అంటారు. ధన త్రయోదశి అంటే సంపద, శ్రేయస్సు పెంచే త్రయోదశి అని అర్థం. ధంతేరస్ నాడు ధన్వంతరికి, కుబేరుడితోపాటు లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. దేవదానవులు సముద్ర మధనం చేస్తున్న వేళ.. ధన్వంతరి భగవానుడి చేతిలో కలశంతో దర్శనం ఆచ్చారని అంతా నమ్ముతారు. మరి కొన్ని చోట్ల అపమృత్యు నివారణ కోసం దీపాలను వెలిగించడం సంప్రదాయం.ధనత్రయోదశినే కొన్ని ప్రాంతాల్లో 'యమ త్రయోదశి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున సాయంత్రం భక్తులందరూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇంటి చుట్టూ దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. ఈ పూజలో భాగంగా గోధుమ, పెసలు, మినుములు, కందులు, బార్లీ .. మొదలైన వాటిని అమ్మవారికి సమర్పిస్తారు. అలాగే అపమృత్యు నివారణ కోసం నూనెతో దీపం వెలిగిస్తారు. దీనినే 'యమదీపం' అని కూడా అంటారు.'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుఇక ధంతేరస్‌ను ధనలక్ష్మిని ఆరాధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూజించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుందన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ధనత్రయోది రోజున కొంచెంకానీ బంగారం, వెండి కొనుగోలు చేస్తుంటారు ప్రజలు. ఇక వ్యాపారులు కొత్త ఒప్పందాలు చేసుకోవాలన్నా, నూతన వ్యాపార లావాదేవీలకు శ్రీకారం చుట్టాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా 'ధన్‌తేరస్' అనువ్కైన రోజగా భావిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ధంతేరస్‌ను 'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుగా భావిస్తారు.బంగారం కొంటే శుభం..ధంతేరస్ నాడు బంగారం, వెండి.. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తే కలిసిరావడంతోపాటు శుభప్రదం అని చెబుతారు. ఇది సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఈ రోజు ఏం కొనుగోలు చేసినా రెట్టింపవుతుందని విశ్వాసం. అందుకే
ఈ పర్వదినం నాడు బంగారం, వెండితోపాటుగా ఇంట్లోకి అవసరమైన ఇతర వస్తువులను కూడా కొనుగోలు చేస్తారు.లక్ష్మి, గణేశుడి విగ్రహాలు కొనొచ్చు..బంగారం, వెండి వస్తువులతోపాటు వెండి లక్ష్మి, గణేశుడి విగ్రహాలను కొనుగోలు చేయవచ్చు. చీపురును లక్ష్మీదేవి రూపంగా పరిగణిస్తారు. ఈ రోజు చీపురు కొనడంతో పేదరికం, కష్టాలు, అనారోగ్య సమస్యలతోపాటు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని ప్రతీతి. వాహనం కొనడం కూడా శ్రేయస్కరమే.

# స్వయంకృషే యువతకు శ్రీరామరక్ష దశరథ్ నాయక్





**నమస్తే భారత్ అక్టోబర్ 17 తలకొండ పల్లి** :యువతకు స్వయంకృషే శ్రీరామరక్ష అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశంలో అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. శుక్రవారం కడ్తాల్ మండలం గనుగుమర్ల తండ గ్రామపంచాయతీకి చెందిన విస్లావత్ సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ ను రిబ్బన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంకృషితో టెంట్ హౌస్ వ్యాపారం ప్రారంభించిన సురేష్ దంపతులను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ నాయకులు పాండు నాయక్ శీను నాయక్ భీమన్ నాయక్ శంకర్ నాయక్ పాండు నాయక్ రాజు నాయక్ మదన్ లాల్ అర్జున్ సేవ్య సక్రు లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్



**నమస్తే భారత్ :-మరిపెడ** :రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా రేపు అక్టోబర్ 18వతేదీన జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది.డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో రేపు జరగబోయే రాష్ట్ర బంద్ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని, బీసీలకు న్యాయం జరిగే విధంగా పార్టీ యొక్క అంకితభావాన్ని ప్రజలకు.త ెలియజేయాలి. మండలఅధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, టౌన్ అధ్యక్షులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు అందరూ తమ మండల కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని, ఈ బంద్ విజయవంతం చేయాలి.

# మన కోసం జరిగే పోరాటంలో మనం కచ్చితంగ పాల్గొనాలి

- అన్ని పార్టీలలో ఉన్న బీసీలు ఈ బంద్ లో భాగస్వాములు అవ్వాలి
- ముందు మనం అడుగువేస్తేనే అన్ని వర్గాల మద్దతు లభిస్తుంది..
- మరో తెలంగాణ పోరాటం అవ్వాలి



**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్17**:తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ రేపు జరుగబోయే బీసీ 42% రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బంద్ లో తప్పనిసరిగా భాగస్వాములు కావాలి.ఈ బంద్ మన భవిష్యత్తు కోసం, మన హక్కుల కోసం జరుగుతున్న పోరాటం. మనకు న్యాయం జరగాలంటే ముందు మనం ముందుకు రావాలి. మన కోసం జరుగుతున్న ఈ మహా పోరాటంలో మనం పాల్గొనక పోతే మన హక్కులను మరెవరు కాపాడ గలరు?మన బలం మన ఐక్యతలో ఉంది. బీసీలందరం ఏకతాటిపైకి వస్తేనే ప్రభుత్వం, అన్ని వర్గాల నాయకులు మన డిమాండ్ ను గౌరవిస్తారు.రేపటి బంద్ లో ప్రతీ బీసీ సోదరుడు, సోదరి, యువకుడు, విద్యార్థి, కార్యకర్త ఎవరి అయినా తమ వంతు పాత్రను నిర్వర్తించాలి.ఇది కేవలం రాజకీయ పోరాటం కాదు ఇది సమాజ న్యాయం కోసం బీసీ సమాజం చేస్తున్న చరిత్రాత్మక ఉద్యమం!మన ఐక్యతతోనే 42% రిజర్వేషన్లు వాస్తవం అవుతాయి.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దారుణం..

## ఫారెస్ట్ సిబ్బందిపై వేట కొడవళ్లతో దాడి



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబరు17** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బంది పై ఆదివాసీ పోడు రైతులు ఇవాళ(శుక్రవారం) వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాలైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదివాసీ పోడు రైతులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ అధికారులపై దాడి చేస్తే ఊరుకునేది లేదని ఆదివాసీ పోడు రైతులని పోలీసులు హెచ్చరించారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
శనివారం,
అక్టోబర్ 18, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# మరిపెడలో నిర్లక్ష్యానికి నిదర్శనం గాంధీ విగ్రహం పక్కన మద్యం సీసాలు



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహం పరిసర ప్రాంతం శుభ్రత లోపంతో నిర్లక్ష్యానికి గురవుతోంది. దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహానేత విగ్రహం పక్కనే బీరు సీసాలు కనిపించడం స్థానికుల ఆగ్రహానికి కారణమైంది. ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలోనే ఇలా చెత్తగా ఉండటం బాధాకరమని ప్రజలు విమర్శిస్తున్నారు.స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ పేరుతో శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వ యత్నాలకు విరుద్ధంగా ఇలాంటి దృశ్యాలు చోటు చేసుకోవడం అధికారులు నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నదని స్థానికులు చెబుతున్నారు.విగ్రహ పరిసరాలను శుభ్రంగా ఉంచి, గాంధీజీకి తగిన గౌరవం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# రేపటి బీసీ ల జేఏసీ బంద్ కు ఎస్ఎఫ్ఐ(ఎస్ ఎఫ్ ఐ)సంపూర్ణ మద్దతు

- **ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వద్ల శ్రీకాంత్**
- **ఈ నెల18వ తేదీన తెలంగాణ బంద్ ను విజయవంతం చేద్దాం**



**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్ 17:**స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను విధిగా నిర్వహించాలని,బీసీ జేఏసీ ల పిలుపు మేరకు 18న రాష్ట్ర వ్యాప్త బంద్ కార్యక్రమానికి అన్ని కుల సంఘాలతో పాటు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతున్నాం.లిఅన్ని విద్యా సంస్థలు, కిరణం షాప్ లు, బస్సులు, ఆటోలు అన్ని ప్రైవేటు వాహనాలు, వాణిజ్య సంస్థలు, హోటళ్ళు సినిమా హాల్ లు పెట్రోల్ పం పు లు బంద్ ను పాటించాలి విజ్ఞప్తి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా అన్ని బంద్ చేసి షాద్ నగర్ తాలూకా లో బంద్ ను సంపూర్ణంగా పాటించి విజయవంతంచేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు.

## ఆకస్మికంగా మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన. ఎంఈఓ

**ధన్వాడ మండలం / నమస్తే భారత్ :**ధన్వాడ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ను ఎంఈఓ గాయత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలన చేశారు పాఠశాలకు సరఫరా అయిన మధ్యాహ్న భోజనం బియ్యాన్ని సూన్యంగా పరిశీలించారు. విద్యార్థులకు వండించే బియ్యం ఎప్పటికప్పుడు పరిశీలించి బాగాలేని బియ్యాన్ని వెంబడనే రిటర్న్ పంపించాలని ఎంఈఓ చెప్పారు మెనూ ప్రకారం విద్యార్థులకు నానమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ఎంఈఓ ఆదేశాలు ఇచ్చారు.



## బీసీ సంఘాల తెలంగాణ బందు కు సిపిఐ సంపూర్ణ మద్దతు

- **సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ గౌడ్**



**నమస్తే భారత్ :-మరిపెడ :**స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు న్యాయపరంగా రావాల్సిన 42% రిజర్వేషన్ల హక్కుల సాధనకై సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవోను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిది లో చేర్చి బీసీలకు న్యాయపరంగా రావాల్సిన రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ని పార్టీలకతీతంగా న్యాయపరంగా బిల్లును ఆమోదింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 42 శాతం రిజర్వేషన్ ఆమోదం పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని రేపు జరిగే బీసీ సంఘాల తెలంగాణ బందు కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలియజేశారు

## మర్యాద పూర్వక విన్నపం రాష్ట్రస్థాయి బంద్‌కు మద్దతుగా

- **జాతీయ బిసి సంక్షేమ సంఘం మరిపెడ మండలం**



**నమస్తే భారత్ :-మరిపెడ :**అక్టోబర్ 18(శనివారం)న జరుగబోయే రాష్ట్రవ్యాప్త బంద్‌కు బీసీలందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించాలి.ఈ బంద్ బీసీ సమాజ హక్కుల కోసం, సమాన అవకాశాల కోసం, మరియు 42% రిజర్వేషన్ సాధన కోసం జరుగుతోంది.ఈ బంద్ విజయవంతం కావడానికి అన్ని వర్గాల ప్రజలు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు, ఎంప్లాయిస్ యూనియన్లు, కార్మిక సంఘాలు, యువజనులు మరియు మహిళలు ఐక్యంగా ముందుకు రావాలి.మన హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమం సామాజిక న్యాయం, సమానత్వం, మరియు బీసీ సశక్తీకరణకు ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుంది.బిసిలది న్యాయమైన డిమాండ్. దయచేసి బిసి సంఘాల బందుకు సహకరించండి, అవమానాన్ని, అన్యాయాన్ని బీసీలు ఇక సహించేది లేదు.బీసీల కోసం రాజ్యాంగాన్ని మరోసారి సవరించాలి.తెలంగాణలో బీసీల కోసం రాజ్యాంగాన్ని మరోసారి సవరించాలి. గతంలో రాజ్యాంగాన్ని 104 సార్లు సవరించారు. ఇప్పటికే 9వ షెడ్యూల్ పై కోర్టులో పదులకొద్ది కేసులు పెండింగ్ లో ఉన్నాయి, మళ్లీ కోర్టుకు వెళ్లడంలో ప్రయోజనం లేదు. పార్లమెంట్ ద్వారానే ఇది సాధ్యమవుతుంది.మనందరం కలిసి రేపటి బంద్‌ను పూర్తిస్థాయిలో విజయవంతం చేద్దాం.

## నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శశిధర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు గుజ్జులా మహేష్



**నమస్తే భారత్ అక్టోబర్ 17 తలకొండ పల్లి :**తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి ని హైదరాబాదులో డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేసిన. తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్

# షాద్ నగర్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ లో సి.పి.ఆర్ అవగాహన సదస్సు

- **డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ**
- **అమృత జోసెఫ్ వైద్యాధికారి కొందుర్గు**

**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్17:** షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని డిప్యూటీ డి ఎం ఎం హెచ్ వో ఆఫీస్ లో షాద్ నగర్ డివిజన్లోని వైద్య ఆరోగ్య సిబ్బందికి డాక్టర్ వి .విజయలక్ష్మి మరియు డాక్టర్ అమృత జోసఫ్ సి పి ఆర్ పైన అవగాహన కల్పించారు. సి.పి.ఆర్ అనగా కార్డియో పల్మరీ రిసర్కిటేషన్ అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. సి.పి.ఆర్ ప్రాసెస్ మూడు స్టెప్ ల ద్వారా చేయాలని చెప్పారు. స్టెప్ 1:- అన్ కాన్సియస్ లో పడి ఉన్న పేసెంటును ముందుగా చదునైన ప్రాంతంలో వెలికిలా పడుకోబెట్టాలి. అతనిలో ఎలాంటి కదలిక లేకపోతే,వెంటనే పల్స్ చూడాలి అని, వాస్తవానికి మేజర్ హార్ట్ ఎటాక్ అయితే పల్స్ దొరకదు, కాబట్టి మెడ వద్ద పల్స్ చూడాలి, ఒకవేళ అక్కడ కూడా పల్స్ దొరకలేదంటే హార్ట్ ఆగిపోయినట్లు గుర్తించాలి.స్టెప్ 2:- హార్ట్ ఆగిపోయినట్లు గుర్తించిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా సిపిఆర్ చేయాలి. మీ చేతిలో పేషెంట్ చాతి (గుండె మీద కాదు) మధ్య భాగంలో ప్రెస్ చేయాలి అని, ఇలా చేసేటప్పుడు మీ చేతులు బెండ్ కాకుండా స్ట్రెట్ గా ఉండేలా చూసుకోవాలి అని, చాతిని కనీసం ఐదు సెంటీమీటర్ లోతుకు వెళ్లేలా నొక్కాలి అని, నిమిషానికి కనీసం 80 నుంచి 100 సార్లు ఇలా ప్రెస్ చేస్తూ ఉండాలని చెప్పారు.స్టెప్ 3:- ఇలా ఒక్క నిమిషం చేశాక పల్స్ చెక్ చేయాలి పల్స్ దొరకకపోతే పేషెంట్ ముక్కు మూసి అతని నోటిలోకి మీ నోటితో ఆక్సిజన్ ఇచ్చే ప్రయత్నం చేయాలి అని, తర్వాత మళ్లీ









సిపిఆర్ చేయాలని , ఇలా 20 నిమిషాల పాటు చేస్తూ ఉండాలి అని , ఇలా చేస్తే పేషెంట్ గుండె కొట్టుకునే అవకాశం ఉంటుందని డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు.వాస్తవానికి హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా ఈ సి పి ఆర్ చేస్తే మంచి ప్రయోజనం ఉంటుంది , మరి ఆలస్యం చేస్తే లాభం ఉండకపోవచ్చు , ఒకరు పేషెంట్ కు సి పి ఆర్ చేస్తుంటే , చుట్టూ ఉండేవారు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా 108 గాని లేదా ఆ అంబులెన్స్ కి గాని ఫోన్ చేయాలి వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలి అని తెలియజేశారు. నోట్:- జె .శ్రీనివాస్ హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ నేటి కాలం ప్రతి ఒక్కరూ కచ్చితంగా సి .పి. ఆర్ ప్రాసెస్ నేర్చుకోవాలని , దీనివల్ల ఆపత్కాలములో మరొకరి పరాలను కాపాడవచ్చు అని తెలియచేశారు. మీరు నేర్చుకున్న సి.పి.ఆర్ ప్రాసెస్ మీ చుట్టుపక్కల ఉన్న అందరికీ తెలియజేయాలని జె .శ్రీనివాసులు చెప్పారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ డివిజన్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, ఎం.ఎల్ .హెచ్.పి . వైద్య అధికారులు, హెల్త్ సూపర్వైజర్లు డివిజన్లోని ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

# రెండవ రోజు 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు"

**నమస్తే భరత్,,,17/10/2025/ నారాయణపేట జిల్లా:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 13 నుండి 17 వరకు “సీపీఆర్ అవగాహన వారం”గా నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం ప్రతి వ్యక్తికి గుండె ఆగిపోయిన సమయంలో తక్షణ స్పందన ఎలా ఇవ్వాలో తెలియజేయడం, ప్రాణరక్షణ శృంఖలాన్ని ప్రారంభించేందుకు అవసరమైన దశలను నేర్పడం. సీపీఆర్ అనేది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే కీలక ప్రక్రియ. గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆడకపోవడం వంటి సందర్భాల్లో సమయానికి సీపీఆర్ అందించడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడుకోవచ్చు అని, ఈరోజు నారాయణపేట జిల్లా 108 అంబులెన్స్ సిబ్బంది ద్వారా ఈరోజు నారాయణపేట లోని ప్రధాన అంబేద్కర్ చౌరస్తా వద్ద( ప్రజలకు, జర్నలిస్టులకు) మరియు ఆర్టీసీ బస్టాండ్ వద్ద( ప్రజలు మరియు ఆర్టీసీ సిబ్బందికి) మరియు చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు ప్రజలకు సిపిఆర్ పై అవగాహన మరియు సలహాలు సూచనలు చేశారు, నారాయణపేట జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర గారు మరియు108 అంబులెన్స్ సిబ్బంది గుండె నొప్పితో బాధపడి సుహా తప్పిపోయిన వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయాలని అనే అంశంపై ప్రజలకు వాళ్లకు క అర్థమయ్యే విధంగా ప్రజలకు వివరించారు అట్లాగే అత్యవసర సమయాల్లో 108 కి కాల్ చేయండి:వెంటనే




అత్యవసర వైద్య సేవలకు (108 అంబులెన్స్) కాల్ చేసి సహాయం కోరండి. అంబులెన్స్ సహాయం వచ్చేంతవరకు వెంటనే మీరు వ్యక్తి శ్వాసని పరిశీలించండి:బాధితుడి ఛాతి కదులుతుందా, శ్వాస వినిపిస్తుందా చూడండి. శ్వాస లేకపోతే వెంటనే సీపీఆర్ ప్రారంభించండి.సహాయం వచ్చే వరకు కొనసాగించండి:వైద్య సిబ్బంది వచ్చే వరకు లేదా బాధితుడు కదలడం, శ్వాస తీసుకోవడం ప్రారంభించే వరకు సీపీఆర్ ఆపకండి. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర గారు మాట్లాడుతూ “సీపీఆర్ నేర్చుకోవడం ప్రతి ఒక్కరికీ అవసరం. ఇది అత్యవసర పరిస్థితుల్లో ఎవరి ప్రాణాన్నైనా రక్షించగలదు.”“ప్రతి ఒక్కరూ సీపీఆర్ నేర్చుకుందాం ఒక నిమిషం లోపు స్పందిస్తే ఒక ప్రాణం కాపాడవచ్చు!” ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది, టెక్నీషియన్స్ అబ్దుల్ అసాద్, భీమ్ రెడ్డి,వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రేపు చివరి రోజు దరఖాస్తులు మరింత ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు

- **మద్యం దరఖాస్తులకు రేపే 18.10.2025 చివరి రోజు**




**నిర్మల్, తేదీ, అక్టోబర్ 17, 2025 ( నమస్తే భరత్ ప్రతినిధి ) :**నిర్మల్ జిల్లా లోని (47) మద్యం దుకాణాల కు నేడు ఒక్క రోజు సాయంత్రం వరకు (160) దరఖాస్తులు వచ్చాయని, నేటి వరకు మొత్తం (306) దరఖాస్తులు వచ్చాయని శ్రీ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారీ, నిర్మల్ తెలిపారు.






రేపు 18.10.2025 నాడు దరఖాస్తు లకు చివరి రోజు అని తెలిపారు. రేపు చివరి రోజు దరఖాస్తులు మరింత ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.˝రఖాస్తు దారులకు ఏ ఇబ్బంది రాకుండా ఐదు (5) కౌంటర్ లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రత్యేక కౌంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గత పాలసీ లో చివరి తేదీ న (701) దరఖాస్తులు వచ్చాయని ఈసారి ఆ సంఖ్య మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.రేపు చివరి రోజు న 10.00 నుంచే ముందు గానే దరఖాస్తులు దాఖలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.01.12.2023 నుంచి 30.09.2025 వరకు గెజిట్ సీరియల్ నెంబర్ 1 నుంచి 47 వరకు (22) నెలల కాలం లో ప్రతి మద్యం షాపు ద్వారా జరిగిన క్రయ విక్రయాలు జిల్లా ఎక్సైజ్ కార్యాలయం నోటీస్ బోర్డు లో పెట్టడం జరిగింది.
డిగిన వారికి ద్వారా పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు.దరఖాస్తులను జిల్లా కార్యాలయం లో ఉచితంగా ఇస్తామని తెలిపారు.దరఖాస్తులను రేపు అక్టోబరు 18 తేదీ సాయంత్రం వరకు స్వీకరిస్తారు.అక్టోబరు 23న మద్యం దుకాణాల దరఖాస్తులను లాటరీ పద్ధతి లో డ్రా ద్వారా జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారు.ప్రతి దరఖాస్తుకు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మరియు మూడు (3) కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు జత చేయాలి. ప్రతి దరఖాస్తు వెంబడి రూ.3,00,000/- (మూడు లక్షలు) దరఖాస్తు రుసుంగా నాన్ రిఫండబుల్ ఫీ చెల్లించాలి.ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉంటుంది.ఒకరు ఎన్ని మద్యం దుకాణాలకైనా దరఖాస్తులను వేయడానికి అవకాశం
కల్పించారు.డిడి లేద చలాన్లను “జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్అధికారి, నిర్మల్ పేరు మీద “ పేరున తీయాల్సి ఉంటుంది.దరఖాస్తు ఫారాలను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్-అధికారినిర్మల్, 2వ అంతస్తు. రూం నెం.13 లోని, కలెక్టరేట్, నిర్మల్ లొ దాఖలు చేయాలని ఒక ప్రకటన లొ తెలిపారు.మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఈ దిగువ ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# సూర్య ఘర్ 'తో డబ్బు ఆదా

**నమస్తే భారత్ :-తొర్రూరు :**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ.యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకొని డబ్బు ఆదా చేసుకోవచ్చని టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ తెలిపారు.మండలంలోని హరిపిరాల గ్రామపంచాయతీ ఆవరణలో.సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ.యోజన పథకంపై శుక్రవారం రెడ్కో ప్రతినిధులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ మాట్లాడుతూ.సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుతో సొంతంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసి బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ(ఎన్‌పీఐఏ), రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు(ఎస్ఐఏ) ఈ పథకాన్ని అమలు చేస్తాయని తెలిపారు.ప్రజలు పెద్దఎత్తున ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.సూర్యఘర్ యోజన కింద 2 కిలోవాట్ సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60 శాతం, 2 నుంచి 3 కిలోవాట్ సామర్థ్యం సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40 శాతం సబ్సిడీని, 3 కిలోవాట్ వరకూ రూ.78 వేల వరకూ కేంద్ర ప్రభుత్వం రాయితీగా




అందిస్తుందన్నారు.దరఖాస్తుదారులు సోలార్ ప్యానెళ్లను అమర్చుకోవడానికి అనువైన పైకప్పు ఉన్న ఇల్లు, విద్యుత్ కనెక్షన్ కలిగి ఉండాలన్నారు.
గృహాలతో పాటు ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కళాశాలలు తదితర వాటిపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.దరఖాస్తు చేయాలనుకునేవారు డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.పీఎంసూర్యాఘర్ .గవర్నమెంట్ .ఇన్ను.సందర్శించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి దేవయ్య, స్థానికులు పాల్గొన్నారు.

# పత్తి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే టాప్



**హైదరాబాద్, అక్టోబర్ 17:** కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతోందని తెలిపారు. 22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు దళారుల చేతిలో పడి మోస పోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు.క్వింటాల్ పత్తి రూ.8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్ర మంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ప్లాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ప్లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ప్లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు.వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ప్లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పదేళ్లలో కనీస మద్దతు ధర వంద శాతం పెరిగిందన్నారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయని.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# బీసీ బంద్‌కు కవిత మద్దతు



**హైదరాబాద్, అక్టోబరు17:** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో (అక్టోబర్ 18)వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు కవిత.తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

# బంద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి



**హైదరాబాద్ :**బంద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. బంద్ పేరుతో అవాంఛనీయ ఘటనలకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని పేర్కొన్నారు. బంద్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. సాధారణ ప్రజలకు సమస్యలు ఎదురవకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు.బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బీసీ జేఏసీ సంఘం ఈ నెల 18న బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. శనివారం చేపట్టబోయే బంద్ ఫర్ జస్టిస్‌కు ఆయా రాజకీయ పార్టీలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఈ బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల జేఏసీ ప్రజలను కోరింది.

# మామునూరు ఎయిర్‌పోర్టు విమానాశ్రయం కోసం రూ.90 కోట్ల నిధులు విడుదల




**వరంగల్, అక్టోబర్ 17:** తెలంగాణలో విమానయానరంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభు త్వం అనేక చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం హైదరాబాద్‌లో మాత్రమే విమానాశ్రయాలు ఉన్నాయి. ఈక్రమ ంలో రాష్ట్ర ప్రభుత్వం మిగతా జిల్లాల్లో కూడా ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే వరంగల్ జిల్లాలో ఉన్న మామునూరు విమానాశ్రయం పున:ప్రారంభానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) కూడా ఈ విమానాశ్రయం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈక్రమంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఇప్పటికే ఉన్న 696 ఎకరాలతో పాటుగా ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి మరో 280.3 ఎకరాల భూమి అవసరమని ఏఏఐ గుర్తించింది. ఏఏఐ ఈ భూమిని.. రన్‌వే విస్తరణ, ఏటీసీ భవనం, టెర్మినల్ నిర్మాణానికి ఉపయోగించనుంది. ఈ భూసేకరణ కోసం ప్రభుత్వం గతంలో రూ.205 కోట్లు విడుదల చేసింది. ఇక తాజాగా జిల్లా కలెక్టర్ ప్రతిపాదన మేరకు మరో రూ.90 కోట్లు మంజూరు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో విమానాశ్రయ భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది.ఇప్పటికే మామునూరు విమానాశ్రయం పరిధిలో 696 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. దీనిలో విమానాశ్రయం అభివృద్ధికి.. మరీ ముఖ్యంగా ఏ-320 రకం విమానాలు.. సురక్షితంగా ల్యాండ్ కావడం, టేకాఫ్ అవ్వడానికి అవసరమైన కార్యక్రమాల కోసం వినియోగించను న్నారు. దీంతో పాటుగా మరో 280.3 ఎకరాల భూమి కూడా అవసరమని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) గుర్తించింది. ఈభూమి సేకరణ కోసం ఏఏఐ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.భూసేకరణ అంశంతో పాటుగా.. ఏఏఐ మరికొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. దీనిలో భాగంగా వరంగల్ ఎయిర్‌పోర్ట్‌ని అభివృద్ధి చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. విమానా శ్రయం అభివృద్ధితో పాటుగా ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాల నిర్వహ ణకు సంబంధించిన ఖర్చులను తామే భరిస్తామని ఏఏఐ ప్రభు త్వానికి హామీ ఇచ్చింది. అలానే రాష్ట్ర ప్రభుత్వం అప్పగించే భూమిలో చేపట్టబో యే పనుల గురించి కూడా సమగ్ర నివేదిక అందజేసింది. ఏటీసీ అంటే విమానాల రాకపోకలను నియంత్రించే కేంద్రం.ఈ అభివృద్ధి పనులన్నీ పూర్తయితే, వరంగల్ ప్రాంతానికి మెరుగైన విమానయాన సేవలు అందుబాటులోకి వస్తాయి అంటున్నారు. ఇక విమానాశ్రయ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు ఎకరాకు రూ.1.20 కోట్లు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈభూసేకరణ కోసమే ప్రభుత్వం తాజాగా రూ.90 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు అవసరమైన భూసేకరణ కోసం వినియోగించనున్నారు

# చివరి రోజు మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకోండి ప్లీజ్




**హైదరాబాద్ :** రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వ దరఖాస్తులు స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. దరఖాస్తుల స్వీకరణకు శనివారమే చివరి రోజు. నిన్నటి వరకు కేవలం 25 వేల మద్యం దరఖాస్తులే వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు.


బుధవారం వరకు 9,600 దరఖాస్తులు రాగా గురువారం ఒక్క రోజే 10 వేల దరఖాస్తులు వచ్చాయి.చివరి రోజు కావడంతో.. అనుకున్న స్థాయిలో దరఖాస్తులు రావేమో అని అధికారులు దిగులు చెందుతున్నట్లు సమాచారం. రియల్ ఎస్టేట్ పడిపోవడం, బిజినెస్ తగ్గిపోవడం లాంటి కారణాలు ఉన్నా కూడా వ్యాపారులు సిండికేట్‌లాగా ఏర్పడి పోటీ లేకుండా దరఖాస్తులు వేస్తున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. గతేడాది మద్యం దుకాణాల కోసం 1.31 లక్షల దరఖాస్తులు రాగా ఈసారి దారుణంగా డిమాండ్ పడిపోయింది. ఈసారి లక్ష లోపే మద్యం దరఖాస్తులు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.దరఖాస్తులు చేయండి ప్లీజ్.మద్యం దరఖాస్తుల కోసం అధికారులు పడరాని పాట్లు పడుతున్నారు. మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకోండి అని గతంలో దరఖాస్తు చేసుకున్న వారి ఫోన్లకు ఎక్సైజ్ శాఖ అధికారులు %హామీ%లు పెట్టి వేడుకుంటున్నారు. గతంతో పోలిస్తే దరఖాస్తులు ఈ సారి తక్కువగా వస్తుండంతో.. మద్యం టెండర్ల కోసం దరఖాస్తులు పెంచడానికి మెసేజీలు పెట్టి మరీ తిప్పలు పడుతున్నారు అధికారులు.

# బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌కు బండారు దత్తాత్రేయ లేఖ



**బీబీనగర్, అక్టోబర్ 17 :** బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ లేఖ రాశారు. ఈ నెల 13వ తేదీన దత్తాత్రేయ బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించి అధ్యా పకులు, విద్యార్థులు, రోగులతో మాట్లాడిన విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎయిమ్స్ అభివృ ద్ధికి పలు సూచనలను చేస్తూ లేక పంపారు. తెలంగాణ రాష్ట్రానికే ప్రధాన వైద్య సంస్థ అయిన బీబీనగర్ ఎయిమ్స్? ఎక్కువ మందికి సమర్థవంతంగా సేవలందించగ లదని వైద్యం, విద్య , ఆరోగ్య సంరక్షణలో అత్యున్నత సేవలు అందించగలదన్నారు. తెలంగాణ ప్రభుత్వం, భారత ప్రభుత్వం మధ్య సహకార సమాఖ్య స్ఫూర్తితో బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధి అవుతుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా పది లక్షల మంది ఔట్ పేషెంట్లకు సేవలందిచనుందని, తెలంగాణలో ఆధునిక ఆరోగ్య సేవలకు కేంద్ర బిందువుగా అవతరిస్తుందన్నారు.సర్వీసు రోడ్డు ద్వారా బస్సులు ప్రయాణించేలా చూడాలినేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) లో అత్యున్నత ర్యాంక్ సాధించనుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో 2019 లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన బహుమతి బీబీనగర్ ఎయిమ్స్ అన్నారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి 163కు ఆనుకుని ఎయిమ్స్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం 200 ఎకరాలను కేటాయించిందని తెలిపారు. ఎంబీబీఎస్ తొలి బ్యాచ్ విద్యార్థులు ఇటీవలే గ్రాడ్యుయేట్‌లు అయ్యారన్నారు. ఎయి మ్స్ బీబీనగర్ చుట్టూ మౌలిక సదుపాయాలు కల్పించాలని, 163 జాతీయ రహదారిపై ప్రతి నిత్యం 250కి పైగా బస్సులు నడుస్తున్నాయని, వాటికి ఎయిమ్స్ ఆవరణలో స్టాప్ ఏర్పాటు చేసి సర్వీసు రోడ్డు ద్వారా ప్రయాణించేట్టు టీజీఎస్ఆర్టీసీని ఆదేశించాలన్నారు. ఘట్‌కేసర్ నుండి బీబీనగర్ ఎయిమ్స్??కు సిటీ బస్సు సేవలు విస్తరించాలన్నారు. ఎంఎంటీఎస్ పొడిగింపు, బస్ డిపో ఏర్పాటు, ఎలక్ట్రిక్ వాహనాల వంటి సేవలు కల్పించాలన్నారు. జాతీయ రహదారులు 163ని, 191పి ని అనుసంధానం చేసేలా బస్సులు ఏర్పాటు చేయాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో సమగ్ర వృద్ధి ఎయిమ్స్‌లో అధునాతన అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, శిక్షణ పొందిన అగ్నిమాపక సిబ్బందిని నియమించాలన్నారు. సిబ్బంది కుటుం బాలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఎయిమ్స్ సమీపంలో సెంట్రల్ లేదా ప్రైవేట్ స్కూల్ జోన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. యాదా ద్రి-భువనగిరి జిల్లా కలెక్టర్ క్యాంపస్ చుట్టూ అవసరమైన పౌర, పరిపాలనా సౌకర్యాల సమన్వయ అభివృద్ధికి ఎయిమ్స్ అధికారులతో కలిసి పనిచేయాలన్నారు. రోడ్లు, భవనాలు, రెవెన్యూ, మున్సిపల్, విద్య, అగ్నిమాపక సేవల విభాగాలతో ఉమ్మడి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ విభాగాల అధికారులకు నిర్దిష్ట పాత్రలను కేటాయించాలన్నారు. ఎయిమ్స్ బీబీనగర్ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రయోజనకరంగా ఉందని, ఎన్‌హెచ్ 163, ఎన్‌హెచ్ 191పి, బీబీనగర్ రైల్వే జంక్షన్ ద్వారా అద్భుతమైన రవాణా సదుపాయాలు కల్పించాలన్నారు. తెలంగాణలో వైద్య, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, ఎయిమ్స్?? అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ స్థలాన్ని ఎంచుకున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య స్థిరమైన భాగస్వామ్యంతో ఈ సంస్థ నిజంగా సమగ్ర వృద్ధి, ప్రజారోగ్య సేవలకు ఒక నమూనాగా ఉద్భవించగలదని లేఖ ద్వారా ఆయన ఆకాంక్షించారు.

# రూ.15,600 కోట్లతో 78 యంగ్ ఇండియా గురుకులాలు




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థలో సమూల మార్పుల చేసేందుకు రెడీ అయ్యింది. ఇందుకోసం పలు కీలక సంస్క రణలు అమలు చేస్తోంది. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధమయిన ప్రభుత్వం. ఆ దిశగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా తాజాగా తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యా ప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 78 యంగ్ ఇండియా గురుకులా లు ఏర్పాటు చ్టేసేందుకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ సర్కార్. రాష్ట్రంలోని అన్ని నియోజ కవర్గాల్లో కలిపి మొత్తం 78 చోట్ల యంగ్ ఇండియా గురుకుల కాంప్లెక్సులు నిర్మించాలని నిర్ణయించుకుంది. దీనిలో భాగంగా ఒక్కో కాంప్లెక్సుకు రూ.200 కోట్లు చొప్పున మొత్తం రూ.15,600 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ ప్రతిపాదనలకు తాజాగా తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. దీంతో పాటు గురువారం నాటి కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.తెలంగాణ ప్రభుత్వ యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీని కోసం భారీ స్థాయిలో నిధులు ఖర్చు చేసేందుకు సిద్ధం అవుతోంది. దీనిలో భాగంగానే 78 యంగ్ ఇండియా గురుకులాల్లో ఒక్కో కాంప్లెక్సుకు రూ.200 కోట్ల చొప్పున మొత్తం రూ.15,600 కోట్లు కేటాయించనుంది. ఆర్థికశాఖ ఇప్పటికే యంగ్ ఇండియా గురకుల కాంప్లెక్స్ నిర్మాణాలకు అవసరమైన పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ఈ ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించారు. గురువారం నాటి కేబినెట్ భేటీలో దీన్ని ఆమోదించారు.ఇదిలా ఉండగా వచ్చే విద్యాసంవత్సరం నుంచి అనగా 2025-26 విద్యా సంవత్సరం నాటికి 100 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలనే నిర్ణయానికి కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. పోయిన సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 250 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించగా.. ఈ విద్యా సంవత్సరంలో మరో 210 విస్తరించారు.తీసుకున్న నిర్ణయానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడానికి ఆసక్తి చూపుతున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటాం



**హనుమకొండ చౌరస్తా :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేవరకు కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొని శక్తిగా నిలబడతామని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనచారి హెచ్చరించారు. శుక్రవారం హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈనెల 18న తలపెట్టిన బీసీ సంఘాల రాష్ట్ర బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు.బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాపార, ఉద్యోగ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాల ద్వారా బీసీ సమాజాన్ని అడ్డుకోవాలని చూస్తే మరో తెలంగాణ ఉద్యమంలా బీసీ పోరాటం ఉండబోతుందని హెచ్చరించారు. బీసీల కులగణన, జనగణన చేయమని అడుగుతున్నాం. 60 శాతం ఉన్న బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అడుగుతున్నామన్నారు.స్వతంత్ర భారతావనిలో బీసీ సమాజం బాధ్యతలు మోసింది తప్పా అధికారంలో భాగస్వామ్యం తక్కువైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను అడ్డుకున్నదని ఆరోపించారు. బీసీ సంఘాల నేతలు పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షులు కేటీఆర్‌ను సైతం కలిసి మద్దతు కోరగా పార్టీ మద్దతు ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్థానిక సంస్థలలో భ్రూణహత్యలకు పాల్పడి రిజర్వేషన్ అడ్డుకుందని, శిశువును గర్భంలో ఉండగానే కాంగ్రెస్ కుట్రలు చేసిందన్నారు.బీసీలంతా ఐక్యంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. హేతువద్ధమైన బీసీల డిమాండ్‌ను ఇతర వర్గాలు కూడా అర్థం చేసుకోవాలని కోరారు. బీసీల అభ్యున్నతి కోసం గత సీఎం కేసీఆర్ వెయ్యి గురుకులాలు ప్రారంభించారని గుర్తుచేశారు. కిందిస్థాయి నుంచి పైకి ఎదగాలంటే రిజర్వేషన్లు తప్పనిసరని అన్నారు.42 శాతం అమల్లోకి వస్తే బీసీలు ఎదుగుతారని కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ దృష్టిలో బీసీలంటే రోబోలని, దశాబ్దాలుగా బీసీలపై జరుగుతున్న అణిచివేతకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. అందని ద్రాక్షగా మారిన బీసీల ఆవేదన రేవంత్‌రెడ్డికి కనిపించడంలేదు. బడ్జెట్‌లో వాటా అడగడం తప్పా. లక్షల కోట్ల బడ్జెట్‌లో కేవలం బీసీలకు రెండు, మూడు కోట్లు బిచ్చమేస్తున్నారని మండి పడ్డారు.దమ్ము, ధైర్యం ఉంటే రాహుల్ గాంధీతో పార్లమెంటును స్తంభింపజేయాలి దమ్ము, ధైర్యం ఉంటే రాహుల్ గాంధీతో పార్లమెంటును స్తంభింపజేయాలని, ఓరుగల్లు వేదికగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసామని దాస్యం వినయ్‌భాస్కర్ వెల్లడించారు. 42 రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, బీసీలపై రేవంత్‌రెడ్డి డ్రామాలు బంద్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణలో అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొలి స్పీకర్‌గా బీసీ బిడ్డ మధుసూదనాచారిని, మండలి స్పీకర్‌గా స్వామిగౌడ్‌ను, ప్రభుత్వ చీఫ్ విప్‌గా తనను ఎంపిక చేసి, రాజకీయంగాబీసీనేతలకుసముచిత స్థానం కల్పించారని గుర్తు చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ రాజకీయ ప్రస్థానం ఇదే




**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు.ఇక జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్‌పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది.నవీన్ యాదవ్ రాజకీయ ప్రస్థానం:హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు.2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్ బై పోల్ లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్‌ఉన్నారు. ప్రస్తుతం

# బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యం




**విజయవాడ, అక్టోబర్ 17:** బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ కుల సంఘాలు భేటీ అయ్యాయి. డాక్టర్ ఎన్. మారేష్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నేతలు, ప్రతినిధులు (శుక్రవారం) కీలక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న అన్ని బీసీ కుల సంఘాలు కలసి జేఏసీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. పార్లమెంట్లో బీసీ సాధన కోసం ఆంధ్రప్రదేశ్‌లో జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల కోసం పోరాటం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం బీసీ బిల్లుతోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని కోరారు. టీడీపీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదగాలన్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు బీసీ బిల్లుపై దృష్టి సారించాలని వినతి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతామన్నారు. చంద్రబాబు బీసీలపై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఓబీసీల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబు మిగిలిపోతారని తెలిపారు. బీసీ బిల్లు కోసం యుద్ధాలు అక్కర్లేదని.. లక్షల కోట్ల బడ్జెట్లో అవసరం లేదన్నారు. జనాభాపరంగా బీసీలకు రావాల్సిన వాటా కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో దశలు వారీగా పార్లమెంటులో బీసీ బిల్లు సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్ మారేష్ పేర్కొన్నారు.

# రెండు బెల్ట్ షాపుల మధ్య గొడవ



**చిత్తూరు, అక్టోబర్ 17:** జిల్లాలోని గంగాధర నెల్లూరు మండలం ఎస్ఎస్ కొండ వద్ద రెండు బెల్ట్ షాపుల మధ్య గొడవ తారా స్థాయికి చేరింది. వైసీపీ వర్గానికి చెందిన బెల్ట్ షాపులో చాలా తక్కువ ధరకే మద్యం లభ్యం కావడంతో జనం ఎగబడ్డారు. బెల్ట్ షాపులో క్వాటర్ బాటల్ మద్యం 70 రూపాయలకే అమ్ముతున్నారు. దీంతో రోజుకు లక్షల్లో వ్యాపారం జరుగుతోంది. ఈ షాకే మందుబాబులు ఎక్కువగా రావడంతో మరో బెల్ట్ షాపుకు వ్యాపారం గణనీయంగా తగ్గింది. దీంతో ఆ బెల్ట్ షాపు యజమాని రెచ్చిపోయాడు. తక్కువ ధరకే మద్యం అమ్ముతున్న బెల్ట్ షాపు యజమానిపై దాడికి దిగాడు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరింది. ఈ దాడి ఒకరు తీవ్రంగా గాయపడటంతో వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. అయితే విషయం పెద్ద మనుషుల పంచాయితీకి వెళ్లింది. వారు ఇద్దరి మధ్య రాజీ కుదర్చినప్పటికీ సమస్య సద్దుమణగని పరిస్థితి. ములకలచెరువు వద్ద బయటపడ్డ నకిలీ మద్యం ఘటనకు ముందే ఇది చోటు చేసుకున్నప్పటికీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మొలకలచెరువు నకిలీ మద్యం దిగుమతి చేసుకుని తక్కువ ధరకు విక్రయించారానే అనుమానాలు వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఎస్ఎస్ కొండ వద్ద గతంలో ఒక్క వైన్ షాపు మాత్రమే ఉండేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక మండలంలో నాలుగు షాపులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. లక్కీ డ్రాలో టీడీపీ సానుభూతిపరులకు ఒకటి, మిగతా వైసీపీ సానుభూతిపరులకు రావడంతో బెల్ట్ షాపులు వచ్చాయి. అయితే వ్యాపారంలో పార్టీలు లేవని సిండికేట్‌గా ఏర్పడి షాపులు నడిపించుకుంటున్నారు బెల్ట్ షాపు యజమానులు. అయితే ఎస్ఎస్ కొండ వద్ద ఇరు వర్గాలకు చెందినవారు చెరొక బెల్ట్ షాపును ఏర్పాటు చేసుకున్నారు. క్రమేపీ వైసీపీకి చెందిన బెల్ట్ షాప్‌లో రోజులో లక్షపైనే వ్యాపారం నడుస్తుండేది. దీంతో పోటీగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ యజమాని తనకు వ్యాపారం తక్కువ నడుస్తోందంటూ గొడవకు దిగాడు. తీరా ఆ షాపులో తక్కువ ధరతో క్వాటర్ మందు ఇస్తున్నారన్న సమాచారం తెలియడంతో మద్యం ప్రియులు ఆ షాప్‌కు క్యూ కట్టినట్లు బయటపడింది. అయితే ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా తక్కువ ధరకే ములకలచెరువు నకిలీ మద్యాన్ని అనుమతులు లేని బెల్టు షాపులో అమ్ముతున్నారా అన్నది తెలియాల్సి ఉంది.

# లడ్డూ ధరలపై వదంతులకు ఫుల్ స్టాప్



**తిరుమల, అక్టోబర్ 17:** తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఎక్కడెక్కడి నుంచో భక్తులకు కొండకు తరలివస్తుంటారు. తిరుమల శ్రీవారు ఎంత ఫేమస్సో... శ్రీవారి లడ్డూ కూడా అంతే ఫేమస్ అని చెప్పుకోవాలి. శ్రీనివాసుడిని దర్శనం చేసుకున్న తర్వాత శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ఎంతో పవిత్రంగా భావించి తీసుకుంటారు భక్తులు. అయితే గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం ధరలను పెంచుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. తిరుమల లడ్డూను పెంచేందుకు టీటీడీ ప్రయత్నాలు చేస్తోందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా శ్రీవారి ధరల పెంపు ప్రచారంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ. ధరల పెంపుపై క్లారిటీ ఇచ్చారు. శ్రీవారి లడ్డూ ధరలను పెంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు టీటీడీ ఛైర్మన్. లడ్డూ ధరల పెంపు వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలనే కొన్ని ఛానళ్లు పని గట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డు ధరల పెంపు అంటూ నిరాధార వార్తలను ప్రసారం చేస్తున్నారని అన్నారు. టీటీడీపై కొన్ని ఛానళ్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. లడ్డూ ధరలను పెంచే ఉద్దేశం టీటీడీ లేదని స్పష్టం చేశారు. టీటీడీ, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# టీటీడీ పరకామణి చోరీ కేసుపై హైకోర్టు సీరియస్



**అమరావతి :** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో పరకామణి చోరీ కేసు అంశంపై ఏపీ హైకోర్టు సీరియస్ అయ్యింది. ఈనెల 27 న టీటీడీ ఈవో కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. వైసీపీ హయాంలో జరిగిన టీటీడీ పరకామణి చోరీ కేసుపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ అధికారులు సీజ్ చేసిన ఫైళ్లు, ప్రాథమిక నివేదికను హైకోర్టుకు సమర్పించారు. అయితే ఘటనపై ఎందుకు కౌంటర్ దాఖలు చేయలేదని టీటీడీ ఈవోపై హైకోర్టు ఆగ్రహం, అసహనం వ్యక్తం చేసింది. ఈనెల 27న టీటీడీ ఈవో కోర్టు ముందు హాజరుకావాలని , లేనిపక్షంలో రూ. 20 వేలు జరిమానా చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై కౌంటర్ దాఖలు చేసేందుకు టీటీడీ అధికారులు సమయం కోరగా ఈనెల 27కు విచారణ వాయిదా వేసింది. రవికుమార్ అనే ఉద్యోగి పెద్ద ఎత్తున పరకామణిని కొల్లగొట్టారని 2023లో ఫిర్యాదులు వెళ్లాయి. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపకుండానే అప్పటి టీటీడీ అధికారులు లోకాయుక్తతో రాజీ చేయించారు. ప్రస్తుతం తాజాగా పరకామణిలో చోరీ వ్యవహారంపై శ్రీనివాసులు అనే వ్యక్తి పిటిషన్ వేయడంతో ఏపీ హైకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో తిరుమల పరకామణిలో దస్త్రాలను సీఐడీ అధికారులు సీజ్ చేశారు.

# రాజకీయ వ్యవస్థలో యువతను భాగస్వామ్యం చేస్తాం




**అమరావతి, అక్టోబరు17 :** రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. ఇందులో భాగంగా 'సేనతో సేనాని – మన నేల కోసం కలిసి నడుద్దాం' అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుందని తెలిపారు. మార్పు కోరుకుంటే రాదని.. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేశాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుందని ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు కోడ్ స్కాన్ చేసి, లేదా లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసం




**అమరావతి, అక్టోబరు17 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ తిరుపూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసం అయిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు ప్రాణం పోశారని ఉద్ఘాటించారు. (గురువారం) తిరుపూర్‌లో మీడియాతో మాట్లాడారు ఎమ్మెల్యే కొలికపూడి. పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం దీపావళి శుభవార్త చెప్పిందని పేర్కొన్నారు. నిర్వాసితుల కోసం కూటమి ప్రభుత్వం తాజాగా రూ.1,100 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఇదే ఏడాదిలో జనవరిలోమరో రూ.1000 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. 16 నెలల్లోనే నిర్వాసితులకు రూ.2,100 కోట్లు తమ ప్రభుత్వంలో విడుదల చేశామని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏపీలోని సాగునీటి ప్రాజెక్టులను విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. రివర్స్ టెండరింగ్ పేరుతో మొత్తం పోలవరం ప్రాజెక్టుని వరదల్లో ముంచేశారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు గత వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. డయాఫ్రం వాల్ జగన్ అసమర్థత కారణంగానే దెబ్బతిందని ఐఐటీ హైదరాబాద్ నిపుణులు వెల్లడించారని గుర్తుచేశారు. పోలవరం పూర్తికాకుండానే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు ఇస్తున్నట్టు జగన్ రెడ్డి డ్రామా ఆడారని ఎద్దేవా చేశారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తికాకుండానే జాతికి అంకితం చేసి జగన్ నవ్వులపాలయ్యారని సెటైర్లు గుప్పించారు. అక్రమ ఇసుక దందా కోసం అన్నమయ్య ప్రాజెక్టును వరదల్లో ముంచేసి... 42 మంది ప్రాణాలు తీశారని ఫైర్ అయ్యారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసేలా తమ ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు ఇప్పటివరకు 86 శాతం పూర్తయ్యాయని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేశామని నొక్కిచెప్పారు. ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# సామాన్యులకు ఉపయోగపడేలా పోస్టల్, బీఎస్ఎన్ఎల్ సంస్థల పురోగతి



ఢిల్లీ అక్టోబరు17: భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. (శుక్రవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు పెమ్మసాని చంద్రశేఖర్. ప్రస్తుతం గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటైన తర్వాత చాలా సంస్థలు ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయని వివరించారు. బెంగళూర్ లాంటి ప్రాంతాల్లో ఒక ఎకో సిస్టం ఏర్పాటైందని.. ఆ ప్రాంతంతో విశాఖపట్నానికి పోలిక అవసరం లేదని స్పష్టం చేశారు. పోస్టల్, బీఎస్ఎన్ఎల్, తదితర సంస్థలను కామన్ మ్యాన్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు పెమ్మసాని చంద్రశేఖర్. ఖర్చులు ఎక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉండే పోస్టల్ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి కేంద్ర సహాయ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంట న్నామని చెప్పుకొచ్చారు. రాబోయే కాలంలో పోస్టల్ సంస్థను ఆదాయం అందించే సంస్థగా తీర్చిదిద్దుతామని ఉద్ఘాటించారు పెమ్మసాని చంద్ర శేఖర్. బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపర చడా నికి దాదాపుగా 20 వేల కొత్త సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వినియోగ దారుల భద్రత కోసం సంచార్ సాతి యాప్ సేవ లను అందిస్తున్నామని తెలిపారు. టెలికాం విని యోగదారులను ఫైనాన్షియల్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# మెడికల్ కాలేజీలను పీపీపీతో చేస్తే తప్పేంటి



**విజయవాడ, అక్టోబర్ 17:** పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం వల్ల నష్టం లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ. వైసీపీ అసత్య ప్రచారంతో రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. 33 యేళ్ల తరువాత మళ్లీ ప్రభుత్వానికి ఆ కళాశాలు చెందుతాయని. మెడికల్ కళాశాలలు పూర్తి అయితే 1500 సీట్లు వస్తాయని. ఇందులో 725 సీట్లు పూర్తిగా ఉచితమని ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెస్తే ప్రజలకు మంచి జరుగుతుందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ప్రతి చోటా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఏదో మాట్లాడుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 108, 104లను ప్రైవేటు వ్యక్తులతో నడిపారని గుర్తుచేసిన మంత్రి.. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పార్టనర్ షిప్‌తో చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అసెంబ్లీ కి రా చర్చిద్దాం అంటే వచ్చే ధైర్యం లేదని విమర్శించారు. రిషికొండలో వందల కోట్లు తో భవనాలు నిర్మించారని.. మరి ఈ మెడికల్ కళాశాలలు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు చదువకుండా యువత మేదో సంపత్తిని జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. నర్సీపట్నంలో మెడికల్ కళశాలను జగన్ నిర్మించలేదని.. ఐదు వందల కోట్లు అయితే జగన్ ఖర్చు పెట్టింది ఇరవై కోట్లు మాత్రమే అని తెలిపారు. మెడికల్ కళాశాలకు ఆయన ఇచ్చే నిర్వచనం ఏమిటో జగన్‌కే అర్థం కాదంటూ దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే ఈ మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ప్రజలను తక్కువ అంచనా చేసిన జగన్‌కు తగిన గుణపాఠం చెప్పారని.. అయినా ఇంకా పాత పద్ధతిలోనే జగన్ వెళుతున్నారని విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ స్కీం తెచ్చింది జగనే అని.. ఇప్పుడు ఆయనే విమర్శిస్తున్నారని అన్నారు. బీజేపీ అధికార ప్రతినిధులపై గురుతర బాధ్యతలు ఉన్నాయన్నారు. ఏ అంశం మాట్లాడినా ఆ విషయంపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఆగ్రహం, ఆనందం, ఆవేదన అయినా మీడియా సమావేశాల్లో, సభల్లో ముఖంలో కూడా కనిపించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

# ట్రోలింగ్‌కు జాతిపిత నారా లోకేశ్ నేను సెటైర్లు వేస్తే తట్టుకోలేవు



**వైజాగ్:** వైజాగ్‌లో ఏర్పాటు చేస్తున్న గూగుల్ డేటా సెంటర్‌తో రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని కూటమి ప్రభుత్వం ప్రకటనపై ఏపీ మాజీ ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. వాస్తవానికి విరుద్ధంగా ఉన్న ఈ ప్రచారంపై వైసీపీ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోగా.. మంత్రి నారా లోకేశ్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆయన నన్ను గుడ్డు అని అంటే.. నేను పప్పు అని అంటానని.. ఇలా వ్యక్తిగత విమర్శల వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనమేమీ ఉండదని హితవు పలికారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఒప్పందం కారణంగా భారీగా ఉద్యోగాలు వస్తాయని ప్రచారం జరుగుతుందని నారా లోకేశ్ తెలిపారు. దీనిపై ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మీడియా ముందుకొచ్చి క్లారిటీ ఇస్తారేమో అని భావించానని అన్నారు. కానీ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ డేటా సెంటర్‌ను వైసీపీ వ్యతిరేకిస్తున్నట్లుగా తప్పుడు ప్రచారం మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్‌ను స్వాగతిస్తున్నామని ఆనాడే వైసీపీ తెలిపిందని గుర్తుచేశారు. కేవలం గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఎంతమందికి ఉద్యోగాలు వస్తాయి? రాష్ట్రానికి ఎంత ఆదాయం వస్తుందని మాత్రమే అడిగామని.. అందులో తప్పేముందని నిలదీశారు. వైజాగ్‌లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని టీడీపీ నేతలు అంటున్నారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. కానీ ఆ కంపెనీకి ప్రపంచవ్యాప్తంగా 1.88 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని పేర్కొన్నారు. మరి మన ఒక్క రాష్ట్రంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఎలా వస్తాయని అనుమానం వ్యక్తం చేశారు. అయినా ఉద్యోగాల గురించి చెప్పాల్సింది లోకేశ్, టీడీపీ నేతలు కాదని అన్నారు. ఈ విషయంపై గూగుల్‌నే స్పష్టత ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఉద్యోగాలపై గూగుల్‌తోనే చెప్పించాలని గుడివాడ అమర్‌నాథ్ సూచించారు. కనీసం ఆ సంస్థతో అధికారికంగా ప్రెస్‌నోట్ అయినా రిలీజ్ చేయించాలన్నారు. నిజంగా రెండు లక్షల ఉద్యోగాలు రావడం నిజమని తేలితే.. మేమే సన్మానం చేస్తామన్నారు. అసలు గూగుల్‌తో సమాధానం చెప్పించడానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. నన్ను గుడ్డు అంటే.. నేను పప్పు అంటానని ఎద్దేవా చేశారు. నన్ను గుడ్డు అన్నా.. నేను లోకేశ్‌ను పప్పు అన్నా రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని.. ముందు ప్రజలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలని సూచించారు. మాయమాటలతో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేయవద్దన్నారు. విశాఖ నగరానికి ఏడాదికి ఐదు టీఎంసీల నీళ్లు అవసరమని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌కు 3 టీఎంసీల నీళ్లు అవసరమని.. ఎలా సర్దుబాటు చేస్తారని ప్రశ్నించారు. డేటా సెంటర్ వల్ల ఒకటి నుంచి రెండు సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారని.. దాని మీద ఏమైనా స్టడీ చేశారా అని నిలదీశారు. ఒక రోజు మొత్తానికి విశాఖ నగరానికి ఎంత కరెంట్ అవసరం, గూగుల్ డేటా సెంటర్‌కు ఒక గంటకు ఎంత కరెంట్ అవసరమవుతుందనేది తెలుసుకున్నారా అని అడిగారు. నువ్వు మంత్రిగా ఎన్ని పరిశ్రమలు తెచ్చావని.. నేను మంత్రిగా ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చామో కూర్చుని రాసుకుందామా అని నారా లోకేశ్‌ను గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు. అమరావతి రోడ్లు తప్ప మంత్రిగా రాష్ట్రానికి నువ్వు ఏం చేశావని ఎద్దేవా చేశారు. నేను వెటకారంగా మాట్లాడటం మొదలు పెడితే లోకేశ్ భరించలేరని అన్నారు. వర్ధంతికి జయంతికి తేడా తెలియని వ్యక్తి కూడా మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. ఆయనలా నేను ఎవరి స్క్రిప్ట్ తీసుకొని చదవనని అన్నారు. ట్రోలింగ్‌కు జాతిపిత లోకేశ్ అని సెటైర్ వేశారు. ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.

# తొక్కిసలాట తర్వాత కర్ణాటక కేబినెట్ కీలక నిర్ణయం



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాట సంఘటన తరువాత, బెంగళూరులోని ఎం.చిన్న స్వామి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సామర్థ్యం, భద్రతపై తీవ్ర అనుమా నాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృ త్వంలో గురువారం (అక్టోబర్ 16) జరిగిన కర్ణాటక మంత్రివర్గం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. బెంగళూరు నగరంలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా సముదాయం నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బెంగుళూరు జిల్లాలోని ఆనేకల్ తాలూకాలో ఈ భారీ ప్రాజె క్టును నిర్మించనున్నారు. సుమారు రూ.2,350 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జా తీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా సముదా యాన్ని నిర్మిం చడానికి మంత్రివర్గం గురువారం ఆమోదించింది. ఈ వివరాలను సమా వేశానంతరం మంత్రి హెచ్.కె. పాటిల్ వెల్లడించారు. ఇండ్లవాడి గ్రామ ంలోని సూర్యనగర్ నాల్గవ దశ విస్తరణలో మొత్తం 75 ఎకరాల విస్తీర్ణ ంలో ఈ స్టేడియం నిర్మించాలని గృహనిర్మాణ శాఖ ప్రతిపాదించింది. దీనికి కేబినెట్ ఆమోదం తెలిపింది.కర్ణాటకలో మైసూర్, తుమకూరులలో నిర్మాణంలో ఉన్న స్టేడియంల తర్వాత, ఇది రాష్ట్రంలో మూడవ అంతర్జా తీయ స్టేడియం కానుంది. గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ఈ ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. కొత్తగా నిర్మించబోయే ఈ స్టేడియం 80,000 మంది ప్రేక్షకుల కెపాసిటీ కలిగి ఉంటుంది. అంతేకాకుండా, ఇది 24 ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలకు అవసరమైన సౌకర్యాలను కలిగి ఉంటుంది. అదనంగా 3,000 సీట్ల కెపాసిటీ గల ఒక అసెంబ్లీ హాల్ కూడా నిర్మించనున్నారు. ఇంటర్నేషనల్ లెవల్ సౌకర్యాలతో ఇది దేశంలోనే అతి పెద్ద క్రీడా సముదాయాల్లో ఒకటిగా నిలవనుంది.బెంగుళూరులో ప్రస్తుతం ఉన్న ఎం. చిన్నస్వామి స్టేడియం కేవలం 38,000 మంది ప్రేక్షకులను మాత్రమే అనుమతించగలదని గృహనిర్మాణ శాఖ డాక్యుమెంట్లు పేర్కొంటున్నాయి. చిన్న నగరాలు కూడా దీనికంటే పెద్ద స్టేడియంలను కలిగి ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఇటీవల రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ గెలుపు తర్వాత జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన తరువాత చిన్నస్వామి స్టేడియంలో ఇంటర్నేషనల్ మ్యాచులు జరుగలేదు. ఈ ఘటన, స్టేడియం కెపాసిటీ పై ఉన్న ఆందోళనల కారణంగానే ప్రభుత్వం ఈ కొత్త, పెద్ద స్టేడియం నిర్మాణానికి చొరవ తీసుకుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కోసం డీపీఆర్, ఫీసబిలిటీ స్టడీ రెడీ చేయాలని సంబంధిత శాఖను మంత్రివర్గం ఆదేశించింది.

# అదృష్టాన్ని తెచ్చే ధంతేరస్



ధంతేరస్ దీపావళి పండుగకు ముందు త్రయోదశి నాడు వస్తుంది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు ధంతేరస్ పర్వదినం జరుపుకుంటారు. అందుకే ధంతేరస్‌ను ధనత్ర యోదశి అని కూడా పిలుస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 18న ధంతేరస్ వచ్చింది. ధంతేర స్‌తోనే దీపావళి పండుగ వేడుకలు మొదల వుతాయి. ఐదు రోజుల పాటు సాగు తాయి.ధంతేరస్ అంటే.అంతేకాదు.. దీపావళికి ముందు వచ్చే ఈ త్రయోదశిని ధంతేరస్.. ధన త్రయోదశి.. చోటీ దీపావళి అంటారు. ధన త్రయోదశి అంటే సంపద, శ్రేయస్సు పెంచే త్రయోదశి అని అర్థం. ధంతేరస్ నాడు ధన్వం తరికి, కుబేరుడితోపాటు లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. దేవదానవులు సముద్ర మధనం చేస్తున్న వేళ.. ధన్వంతరి భగవానుడి చేతిలో కలశంతో దర్శనం ఆచ్చారని అంతా నమ్ము తారు. మరి కొన్ని చోట్ల అపమృత్యు నివారణ కోసం దీపాలను వెలిగించడం సంప్రదాయం. ధనత్రయోదశినే కొన్ని ప్రాంతాల్లో 'యమ త్రయోదశి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున సాయంత్రం భక్తులందరూ లక్ష్మీదేవిని పూజిసా రు. ఇంటి చుట్టూ దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. ఈ పూజలో భాగంగా గోధుమ, పెసలు, మినుములు, కందులు, బార్లీ మొదలైన వాటిని అమ్మవారికి సమర్పిస్తారు. అలాగే అపమృత్యు నివారణ కోసం నూనెతో దీపం వెలిగిస్తారు. దీనినే 'యమదీపం' అని కూ డా అంటారు.'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుఇక ధంతేరస్‌ను ధనలక్ష్మిని ఆరాధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూజించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుందన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగా రం, వెండి వంటి వస్తువులు కొనుగోలు చేయ డం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ధనత్ర యోదిసాయంత్రం భక్తులందరూ లక్ష్మీదేవిని పూజిసా రోజున కొంచెంకానీ బంగారం, వెండి కొనుగోలు చేస్తుంటారు ప్రజలు. ఇక వ్యాపా రులు కొత్త ఒప్పందాలు చేసుకోవాలన్నా, నూతన వ్యాపార లావాదేవీలకు శ్రీకారం చుట్టా లన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా 'ధన్‌తేరస్' అనువ్కెన రోజగా భావిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ధంతేరస్‌ను 'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుగా భావిస్తారు.బంగారం కొంటే శు భం.ధంతేరస్ నాడు బంగారం, వెండి.. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తే కలిసిరావడంతోపాటు శుభప్రదం అని చెబుతారు. ఇది సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఈ రోజు ఏం కొనుగోలు చేసినా రెట్టింపవుతుందని విశ్వాసం. అందుకే ఈ పర్వదినం నాడు బంగారం, వెండితోపాటుగా ఇంట్లోకి అవసరమైన ఇతర వస్తువులను కూడా కొనుగోలు చేస్తారు.లక్ష్మి, గణేశుడి విగ్రహాలు కొనొచ్చు.బంగారం, వెండి వస్తువులతోపాటు వెండి లక్ష్మి, గణేశుడి విగ్రహాలను కొనుగోలు చేయవచ్చు. చీపురును లక్ష్మీదేవి రూపంగా పరిగణిస్తారు. ఈ రోజు చీపురు కొనడంతో పేదరికం, కష్టాలు, అనారోగ్య సమస్యలతోపా టు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని ప్రతీతి. వాహనం కొనడం కూడా శ్రేయస్కరమే.

# భారత్‌తో వన్డే సిరీస్ మొదలుకాక ముందే ఆస్ట్రేలియాకు షాక్




భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ప్రార ంభం కావడానికి సరిగ్గా రెండు రోజుల ముందు ఆస్ట్రేలియా జట్టుకు ఒక పెద్ద ఎదు రుదెబ్బ తగిలింది. ఆల్‌రౌండర్ కేమరూన్ గ్రీన్ గాయం కారణంగా ఈ వన్డే సిరీస్ మొత్తం నుంచి వైదొలిగాడు. కండరాల పట్టేయడం కారణంగా అతడు ఈ సిరీస్‌కు దూరమ య్యాడు. అయితే, అతడి స్థానంలో మరొక స్టార్ బ్యాట్స్‌మెన్ మార్నస్ లబుషేన్?కు ఆస్ట్రేలి యా వన్డే జట్టులో చోటు దక్కింది. కేమరూన్ గ్రీన్ కండరాల పట్టేయడం కారణంగా భారత తో జరిగే ఈ వన్డే సిరీస్‌కు దూరం అయ్యాడు. ఈ నిర్ణయం వెనుక ముఖ్య కారణం ఏమి టంటే. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్?కు ముందు సెలక్ట ర్లు ఎటువంటి రిస్క్ తీసుకోవడానికి ఇష్టప డలేదు. ఆస్ట్రేలియా టీం ఒక ప్రకటనలో.. "కేమరూన్ గ్రీన్ కొంతకాలం రిహాబిలిటేషన్ పూర్తి చేస్తాడు. ఆ తర్వాత యాషెస్ సిరీస్‌కు సిద్ధమయ్యేందుకు షెఫీల్డ్ షీల్డ్ మూడవ రౌండ్‌లో ఆడటానికి ప్రయత్నిస్తాడు" అని తెలిపింది.కేమరూన్ గ్రీన్ స్థానంలో ఆస్ట్రేలియా వన్డే జట్టులో మార్నస్ లబుషేన్ చోటు దక్కిం చుకున్నాడు. లబుషేన్ గురువారం క్వీన్స్‌లాండ్ తరఫున షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లో 159 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దేశవాళీ సీజన్‌లో ఇది మార్నస్ లబుషేన్‌కు నాలుగవ సెంచరీ కావడం విశేషం. 31 ఏళ్ల లబుషేన్ ఇప్పటివరకు 66 అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌లు ఆడి, 34.64 సగటు, 83.56 స్ట్రైక్ రేట్‌తో 1871 పరుగులు చేశాడు.మార్నస్ లబుషేన్ భారత్‌పై కూడా అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అతను భారత్‌పై ఇప్పటివరకు 15 వన్డే మ్యాచ్‌లు ఆడి, 13 ఇన్నింగ్స్‌లలో 474 పరుగులు చేశాడు. ఇం దులో 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గత ఏడా ది 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో కూడా మార్న స్ లబుషేన్ 58 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి ఆస్ట్రేలియా గెలుపులో కీలక పాత్ర పోషించాడు. దీంతో గ్రీన్ స్థానంలో లబుషేన్ రాక భారత జట్టుకు అంత తేలికైన విషయం కాదని తెలుస్తోంది.భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ షెడ్యూల్:మొదటి వన్డే: అక్టోబర్ 19 (పెర్త్)రెండవ వన్డే: అక్టోబర్ 23 (అడిలైడ్)మూడవ వన్డే: అక్టోబర్ 25 (సిడ్నీ)ఈ మూడు మ్యాచ్‌లు భారత సమయం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవు తాయి. 8:30 గంటలకు టాస్ పడుతుంది. భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (ఉప-కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మొహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.ఆస్ట్రేలియా వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కారీ, కూపర్ కోనొలీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, మార్నస్ లబుషేన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మిచెల్ ఓవెన్, మాట్ రెన్‌షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, మాథ్యూ కునేమన్, జోష్ ఫిలిప్.

# ధనత్రయోదశికి ముందు భారీగా పెరిగిన బంగారం ధర



బంగారం భగభగమండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ.1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోం ది.ధనత్రయోదశి కి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఇవాళ ఒక్కరోజే ఏకంగా రూ.3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ.1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ.1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా-అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకు పోవడానికి ప్రధాన కారణాలుగా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకు పేర్కొంటు న్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు.అంతేకాదు, రేపు (అక్టోబర్ 18) ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆరోజు బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

# ఇంట్లోనే ఉంటూ నెలకు రూ.50 వేలు సంపాదించే బిజినెస్ ఐడియా



చాలా మంది మహిళలు ఇంటిపట్టున ఉం టారు. ఇంటి పని పూర్తి చేసి, పిల్లలుంటే స్కూ ల్స్‌కు పంపించేసి.. ఆ తర్వాత కాస్త రెస్ట్ తీసుక ుంటూ ఉంటారు. అయితే ఈ ఖాళీ టైమ్‌లో కూడా ఏదో ఒక పని చేస్తూ తమ కాళ్లపై తాము నిలబడటంతో పాటు, కుటుంబా నికి ఎంతో కొంత అండగా ఉండాలని అనుకుం టారు. అలాంటి వారికి కోసం ఒక అద్భుతమైన బిజినెస్ ఐడియా గురించి తెలుసుకుందాం.. సందర్భం ఏదైనా కేక్ కట్ చేయడం కామన్ అయిపోయింది. చాలా మంది కేక్ కటింగ్‌ను చాలా ఎక్కువగా ఇష్టపడుతున్నారు కూడా. ఒకప్పుడు కేవలం పుట్టినరోజు మాత్రమే కేక్ కటింగ్ సెలబ్రేషన్స్ అనేవి ఉండేవి ఇప్పుడు ప్రతి సందర్భంలో కూడా కేక్ కటింగ్ సెలబ్రేషన్స్ చేస్తున్నారు. ఇప్పుడు అందరిలో ఉన్న ఈ ఇష్టాన్నే మహిళలు తమ బిజినెస్‌గా మార్చుకోవచ్చు. ఇంటి వద్ద ఉంటూనే కేక్ బిజినెస్ చేయడం వల్ల చక్కటి ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. కేక్ తయారీలో అత్యంత ముఖ్యమైనది, డిజైనింగ్ అని చెప్పవచ్చు. కేక్ బేస్ తయారు చేసుకున్న తర్వాత దాని మీద క్రీమ్ తో చేసే డిజైనింగ్ అనేది అత్యంత కీలకం. కేక్ తయారీలో మెలుకువలను మహిళలు నేర్చుకున్నట్లయితే ఈ బిజినెస్ లో చక్కగా రాణించవచ్చు అని చెప్పవచ్చు.ఈ బిజినెస్ కోసం మీ ఇంట్లోనే ఒక గదిని కేక్ తయారీ కోసం కేటాయిస్తే మంచిది. దీంతోపాటు ఓవెన్ కొనుగోలు చేసుకున్నట్లం ుతే కేక్ బేస్ తయారు చేసుకోవచ్చు. అలాగే ఇతర పదార్థాలను బయట కొనుగోలు చేయాల్సి ఉంటుంది అందులో ముఖ్యంగా క్రీము, ఫుడ్ కలర్స్ ఉంటాయి. వీలైతే కేక్ తయారీ కోసం మీరు శిక్షణ పొందినట్లయితే చక్కగా ఈ రంగంలో రాణించవచ్చు. శిక్షణ కోసం హోటల్ మేనేజ్మెంట్ సంస్థలు, వృత్తి విద్య నైపుణ్య శిక్షణ సంస్థలు కేక్ తయారీలో శిక్షణ అందిస్తుంటాయి. కేక్ తయారీలో అత్యంత ముఖ్యమైనది క్వాలిటీ మెయింటైన్ చేయడం అని చెప్పవచ్చు. మీరు మంచి క్వాలిటీ టేస్ట్ మెయింటైన్ చేసినట్లయితే కేక్ తినేందుకు ఎక్కువగా జనం ఇష్టపడుతుంటారు. ఇక కేక్ సేల్స్ విషయానికి వచ్చినట్లయితే ఆన్లైన్ ద్వారా మీరు కేక్స్ విక్రయించినట్లయితే మంచి ఆదాయం పొందవచ్చు.

# మ్యాచ్‌కు ముందు రోజు రాత్రంతా రోదనే



ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ విజయాల్లో టీమిండియాకు కీలకంగా నిలిచిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి. అయితే, కీలక మ్యాచ్‌లకు అతడు ఎలా సిద్ధమవుతాడో తాజాగా చెప్పుకొ చ్చాడు. 'కొత్త మ్యాచ్‌లకు ముందు నేను చాలా ఇబ్బంది పడతాను. టోర్నీ ముందు రోజు రాత్రంతా రోదిస్తా. రేపేమవుతుందో, ఎలా గడుస్తుందో అన్న ఆలోచనలు నన్ను కుదిపేసా యి' అని చెప్పుకొచ్చాడు. ప్రతి టోర్నీకి ముందు ఇలాగే జరుగుతుందని అన్నాడు. క్రికెట్ టాక్ షో 'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్'లో ఈ కామెంట్స్ చేశాడు ఇటీవల కాలంలో టాప్ బౌలర్‌గా కూడా వరుణ్ చక్రవర్తి పేరు తెచ్చుకున్నాడు. ఈ గుర్తింపుపై కూడా అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేను ఇప్పుడు చెస్‌ను ఫాలో అవుతున్నాను. ఇటీవల గుకేశ్ వరల్డ్ చాంపియన్ షిప్ గెలిచినప్పుడు ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తాను వరల్డ్ ఛాంపియన్ అయినా మాగ్నస్ కార్ల్‌సన్ నెం.1 ప్లేయర్ అని ప్రతి ఒక్కరు భావిస్తారని అన్నాడు. నేనూ అంతే.. ఇప్పుడు నేను నెం.1గా ఉండొచ్చు కానీ బుమ్రా టాప్ ప్లేయర్ అని ప్రతి ఒక్కరికీ తెలుసు' అని వ్యాఖ్యానించాడు.ఇటీవల జట్టు విజయాల్లో వరుణ చక్రవర్తి కీలక పాత్ర పోషిస్తూ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్‌లోకి వచ్చాడు. దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో కీలక సమయంలో పాక్ ప్లేయర్లను ఔట్ చేసి ప్రత్యర్థి పతనానికి బాటలు పరిచాడు. వరుణ్ రెండు వికెట్లు తీసుకున్నాక పాక్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. 113/1 దశ నుంచి 146 పరుగులకే ఆలౌట్ అయిపోయింది.ఇక మైదానంలో దూకుడు కనబరచడమే కాకుండా సోషల్ మీడియాలో తన మాటలు, కామెంట్స్‌తోనూ వరుణ చక్రవర్తి దుమ్మురేపు తుంటాడు. ఆసియా కప్‌ను పీసీబీ చీఫ్ తీసుకెళ్లిపోయినా డోన్ట్ కేర్ అంటూ అతడు పెట్టిన పోస్టు తెగ వైరల్ అయ్యింది. మ్యాచ్ అనంతరం అతడు టీకప్పు పట్టుకుని ఓ ఫొటో దిగి సోషల్ మీడియాలో పంచుకున్నాడు. 'ప్రపంచం అంతా ఒకవైపు, నా దేశం ఒక వైపు.. జైహింద్' అంటూ అతడు పెట్టిన పోస్టు అప్పట్లో తెగ వైరల్ అయ్యింది.

# విప్రో ఆదాయం రూ.22,697 కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికానికి (క్యూ2) విప్రో ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన ఒక శాతం పెరిగి రూ.3,246.2 కోట్లుగా నమోదైంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి కంపెనీ లాభం రూ.3,208.8 కోట్లుగా ఉంది. ఈ క్యూ2లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 1.7 శాతం పెరిగి రూ.22,697.3 కోట్లకు చేరింది. ఈ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంతో పోలిస్తే మాత్రం విప్రో లాభం 2.5 శాతం తగ్గగా.. ఆదాయం 2.5 శాతం పెరిగింది. ఈ క్యూ2 ఆదాయంలో 34.3 శాతం బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫఎసఐ) రంగం నుంచి సమకూరింది. కన్స్యూమర్ 18.2 శాతం, ఎనర్జీ, మాన్యుఫాక్చరింగ్ అండ్ రిసోర్సెస్ 17.4 శాతం, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్స్ 15.6 శాతం, హెల్త్‌కేర్ రంగం నుంచి 14.5 శాతం రెవెన్యూ లభించింది.ఏఐ సేవల కోసం విప్రో ఇంటెలిజెన్స్‌కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక సేవలను మరింత విస్తృతం చేసేందుకు విప్రో ఇంటెలిజెన్స్‌ను ప్రారంభించింది సంస్థ. ఏఐ పవర్డ్ ప్లాట్‌ఫామ్స్, పరిష్కారాలు, ఆఫరింగ్స్‌తో కూడిన ఈ ఏకీకృత సూట్ ద్వారా కంపెనీ తన క్లయింట్లకు సమగ్ర స్థాయి ఏఐ సేవలందించనుంది. క్లయింట్లు ఏఐ సంబంధిత ప్రాజెక్టులపై ఎక్కువగా వెచ్చిస్తున్నారని విప్రో సీఈఓ, ఎండీ శ్రీనివాస్ పల్లియా అన్నారు.జేఎసడబ్ల్యూ ఎంజీ మోటార్ మార్కెట్లోకి విండ్సర్ ఇన్‌స్పైర్ ఎడిషన్‌ను తీసుకువచ్చింది. హైదరాబాద్‌లోని పీపీఎస్ మోటా ర్స్ ఎల్‌బీనగర్ షోరూమ్‌లో జేఎసడబ్ల్యూ ఎంజీ

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98

శనివారం,
అక్టోబర్ 18, 2025

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఇదెక్కడి ట్విస్ట్ ఎల్లమ్మ ప్రాజెక్ట్ ఇప్పుడు మ్యూజిక్ డైరెక్టర్ చెంతకి



టాలీవుడ్‌లో రెండు సంవత్సరాలుగా చర్చల్లో ఉన్న ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' మరోసారి వార్తల్లో నిలిచింది. 'బలగం' చిత్రంతో దర్శకుడిగా సూపర్ హిట్ అందుకున్న వేణు యెల్దండి ఈ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నారు. అయితే ప్రాజెక్ట్ ప్రకటించి దాదాపు రెండేళ్లు గడిచినా ఇప్పటికీ పట్టాలెక్కలేదు. 'బలగం'తో పెద్ద విజయం సాధించిన తర్వాత వేణు రెండో సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చాలా మంది నిర్మాతలు అడ్వాన్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, వేణు మాత్రం తన గురువు దిల్ రాజు బ్యానర్‌లోనే ఈ సినిమా చేయాలని నిర్ణయిం చుకున్నారు. 'ఎల్లమ్మ' కథ సిద్ధమైనా హీరో మాత్రం ఇప్పటివరకు ఫిక్స్ కాలేదు. మొదట ఈ సినిమాను నానితో చేయాలని నిర్మాతలు అనుకున్నారు. కానీ ఇతర కమిట్మెంట్స్ కారణంగా నాని ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత నితిన్ పేరు వినిపించింది. ఓ దశలో అధికారిక ప్రకటన కూడా వచ్చింది. అయితే 'తమ్ముడు' ఫలితం ఆశించినంతగా రాకపోవడంతో, బడ్జెట్ ఇష్యూల కారణంగా నితిన్ కూడా ప్రాజెక్ట్ నుంచి వైదొలిగినట్లు టాక్ వచ్చింది. తరువాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పేరు వినిపించింది, కానీ అది కూడా కేవలం రూమర్‌గానే మిగిలిపోయింది. ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాకు హీరోగా ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ను తీసుకోవాలని ఆలోచిస్తున్నారట. వేణు యెల్దండి దర్శకత్వంలో, దిల్ రాజు నిర్మాణంలో డీఎస్పీ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. డీఎస్పీని హీరోగా చూడాలనే ఆలోచన చాలా కాలంగా టాలీవుడ్‌లో వినిపిస్తూనే ఉంది. అయితే ఇప్పటివరకు అది నిజం కాలేదు. ఈసారి మాత్రం వేణు %–% దిల్ రాజు కాంబోలో 'ఎల్లమ్మ' ద్వారా ఆయన నటుడిగా పరిచయం కానున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ వార్తపై ఇప్పటివరకు అధికారిక నిర్ధారణ రాలేదు. అయినప్పటికీ, వేణు రెండో సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందో, ఎవరే హీరోగా ఫైనల్ అవుతారో తెలుసుకోవాలని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'బలగం' తర్వాత వేణు యెల్దండి తెరకెక్కించే 'ఎల్లమ్మ'లి ప్రాజెక్ట్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అనే ప్రశ్న టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. నాని, నితిన్‌ల తర్వాత ఇప్పుడు దేవిశ్రీ ప్రసాద్ పేరు వినిపించడంతో ప్రాజెక్ట్‌పై మరింత ఆసక్తి పెరిగింది.

# ఫ్రేమ్‌లోకి వచ్చిన మరో హీరోయిన్



టాలీవుడ్ సూపర్‌స్టార్ అక్కినేని నాగార్జున ప్రస్తుతం తన సినీ కెరీర్‌లో కీలక మైలురాయిగా నిలిచే 100వ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటివరకు 99 సినిమాల్లో నటించిన నాగార్జునకు ఈ చిత్రం ప్రత్యేకం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా ఆయన కెరీర్‌లో ల్యాండ్‌మార్క్ మూవీగా నిలవనుందని విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటివరకు వచ్చిన టాక్ ప్రకారం, ఈ సినిమాకు "లాటరీ కింగ్" అనే టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. మూవీ కథ రాజకీయ నేపథ్యంలో సాగనుందని తెలుస్తుంది. చిత్రంలో నాగార్జున ద్విపా త్రాభినయం చేయబోతున్నారట. ఒక పాత్రలో సాధారణ వ్యక్తిగా, మరొకటి రాజకీయ నాయకుడిగా కనిపించనున్నాడట. అంతేకాదు చిత్రంలో ముఖ్యమంత్రి పాత్రలో మరో స్టార్ హీరో క్యామియో ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. హీరోయిన్ల విషయంలోనూ అనేక రూమర్లు వినిపిస్తున్నాయి. మొదట సీనియర్ నటి టబు నటించే అవకాశం ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె తప్పుకున్నట్టు సమాచారం. ఆ తర్వాత లేడీ సూపర్‌స్టార్ నయనతార ను తీసుకోవాలని మేకర్స్ పరిగణించినట్లు వార్తలొచ్చాయి. అయితే, చివరికి అనుష్క శెట్టి కీలక పాత్రలో నటించబోతున్నారని సమాచారం. 'బాస్' చిత్రంలో నాగార్జున అనుష్క కెమిస్ట్రీ మంచి గుర్తింపు పొందింది, కాబట్టి ఈ జోడీ ఫ్యాన్స్ కోసం ఎగ్జైటింగ్ గా ఉంటుంది. నాగార్జున %–% అనుష్క కాంబినేషన్‌కు ప్రత్యేక ఫాలోయింగ్ ఉంది. వీరిద్దరు కలిసి నటించిన డాన్, రగడ, ధమరుకం, ఊపిరి, సోగ్గాడే చిన్నినాయనా వంటి చిత్రాలు మంచి విజయం సాధించాయి. ఈ నేపథ్యంలోనే నాగార్జున 100వ చిత్రంలో అనుష్కను తీసుకున్నారనే వార్తలతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. సోషల్ మీడియాలో "నాగార్జున %–% అనుష్క కాంబోతో హిట్ గ్యారంటీ" అనే కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. మేకర్స్ దీనిపై అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ప్రాజెక్ట్ వివరాలు, ఇతర నటీనటుల జాబితా త్వరలో ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అనుష్క శెట్టి ఇటీవల క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో 'ఘాటీ' సినిమా చేసింది, అయితే ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలో ఆమె ఫ్యాన్స్ నాగ్ 100వ చిత్రంలో ఆమె పర్‌ఫార్మెన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టాలీవుడ్ సూపర్‌స్టార్ అక్కినేని నాగార్జున ప్రస్తుతం తన సినీ కెరీర్‌లో కీలక మైలురాయిగా నిలిచే 100వ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటివరకు 99 సినిమాల్లో నటించిన నాగార్జునకు ఈ చిత్రం ప్రత్యేకం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా ఆయన కెరీర్‌లో ల్యాండ్‌మార్క్ మూవీగా నిలవనుందని విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటివరకు వచ్చిన టాక్ ప్రకారం, ఈ సినిమాకు "లాటరీ కింగ్" అనే టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. మూవీ కథ రాజకీయ నేపథ్యంలో సాగనుందని తెలుస్తుంది. చిత్రంలో నాగార్జున ద్విపాత్రాభినయం చేయబోతున్నారట. ఒక పాత్రలో సాధారణ వ్యక్తిగా, మరొకటి రాజకీయ నాయకుడిగా కనిపించను న్నాడట. అంతేకాదు చిత్రంలో ముఖ్యమంత్రి పాత్రలో మరో స్టార్ హీరో క్యామియో ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. హీరోయిన్ల విషయంలోనూ అనేక రూమర్లు వినిపిస్తున్నాయి. మొదట సీనియర్ నటి టబు నటించే అవకాశం ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె తప్పుకున్నట్టు సమాచారం. ఆ తర్వాత లేడీ సూపర్‌స్టార్ నయనతార ను తీసుకోవాలని మేకర్స్ పరిగణించినట్లు వార్తలొచ్చాయి. అయితే, చివరికి అనుష్క శెట్టి కీలక పాత్రలో నటించబోతున్నారని సమాచారం. 'బాస్' చిత్రంలో నాగార్జున %–% అనుష్క కెమిస్ట్రీ మంచి గుర్తింపు పొందింది, కాబట్టి ఈ జోడీ ఫ్యాన్స్ కోసం ఎగ్జైటింగ్ గా ఉంటుంది. నాగార్జున %–% అనుష్క కాంబినేషన్‌కు ప్రత్యేక ఫాలోయింగ్ ఉంది. వీరిద్దరు కలిసి నటించిన డాన్, రగడ, ధమరుకం, ఊపిరి, సోగ్గాడే చిన్నినాయనా వంటి చిత్రాలు మంచి విజయం సాధించాయి. ఈ నేపథ్యంలోనే నాగార్జున 100వ చిత్రంలో అనుష్కను తీసుకున్నారనే వార్తలతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. సోషల్ మీడియాలో "నాగార్జున %–% అనుష్క కాంబోతో హిట్ గ్యారంటీ" అనే కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. మేకర్స్ దీనిపై అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ప్రాజెక్ట్ వివరాలు, ఇతర నటీనటుల జాబితా త్వరలో ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అనుష్క శెట్టి ఇటీవల క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో 'ఘాటీ' సినిమా చేసింది, అయితే ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలో ఆమె ఫ్యాన్స్ నాగ్ 100వ చిత్రంలో ఆమె పర్‌ఫార్మెన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కీర్తి సురేష్ అందం వెనక రహస్యం ఇదే

కీర్తి సురేష్.. సౌత్, నార్త్ సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. బాలనటిగా తెరంగేట్రం చేసిన ఈ అమ్మడు.. ఆ తర్వాత హీరోయిన్ గా ఇండస్ట్రీలో చక్రం తిప్పింది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస హిట్లతో స్టార్ డమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఇటీవలే బాలీవుడ్ ఇండస్ట్రీలోకి తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు చాలా కాలం తర్వాత తెలుగులో అవకాశాలు అందుకుంటుంది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. మహానటి సినిమాతో ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇందులో ఆమె నటనకు అడియన్స్ ఫిదా అయ్యారు. ఆ తర్వాత తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. మహానటి సినిమాతో ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇందులో ఆమె నటనకు అడియన్స్ ఫిదా అయ్యారు. ఆ తర్వాత తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కొన్ని రోజులుగా హిందీలో సినిమాలు చేస్తున్నప్పటికీ .. అక్కడ అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. ఇప్పుడు ఈ బ్యూటీ నార్త్ లో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. చాలా కాలం తర్వాత తెలుగు మరో ప్రాజెక్ట్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ అమ్మడు విజయ్ దేవరకొండ సరసన రౌడీ జనార్ధన్ చిత్రంలో నటిస్తుంది. కొన్ని రోజులుగా హిందీలో సినిమాలు చేస్తున్నప్పటికీ .. అక్కడ అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. ఇప్పుడు ఈ బ్యూటీ నార్త్ లో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. చాలా కాలం తర్వాత తెలుగు మరో ప్రాజెక్ట్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ అమ్మడు విజయ్ దేవరకొండ సరసన రౌడీ జనార్ధన్ చిత్రంలో నటిస్తుంది. ఇదిలా ఉంటే.. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించిన కీర్తి.. తిరిగి ఇండస్ట్రీలో యాక్టివ్ అయ్యింది. అలాగే ఆమె లుక్ సైతం మారిపోయింది. ఒకప్పుడు బొద్దుగా ఉన్న ఈ వయ్యారి.. ఇప్పుడు సన్నజాజి తీగల మారిపోయింది. తాజాగా తన ఫిట్నెస్, బ్యూటీ వెనుక సీక్రెట్ రివీల్ చేసింది. రోజూ ఎన్నో రకాల వ్యాయమాలు చేస్తానని చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే.. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించిన కీర్తి.. తిరిగి ఇండస్ట్రీలో యాక్టివ్ అయ్యింది. అలాగే ఆమె లుక్ సైతం మారిపోయింది. ఒకప్పుడు బొద్దుగా ఉన్న ఈ వయ్యారి.. ఇప్పుడు సన్నజాజి తీగల మారిపోయింది. తాజాగా తన ఫిట్నెస్, బ్యూటీ వెనుక సీక్రెట్ రివీల్ చేసింది. రోజూ ఎన్నో రకాల వ్యాయమాలు చేస్తానని చెప్పుకొచ్చింది. తాను కార్డియో వ్యాయమం చేసి త్వరగా బరువు తగ్గినట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కార్డియోవాస్కులర్ వ్యాయామం అనేది.. వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ చేయడమే అని.. ఇది కేలరీలను త్వరగా బర్న్ చేయడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని వెల్లడించింది. తాను కార్డియో వ్యాయమం చేసి త్వరగా బరువు తగ్గినట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కార్డియోవాస్కులర్ వ్యాయామం అనేది.. వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ చేయడమే అని.. ఇది కేలరీలను త్వరగా బర్న్ చేయడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని వెల్లడించింది. నిపుణుల శిక్షణ లేకుండా ఈ కార్డియో వ్యాయమలు చేయడం వల్ల కండరాల నష్టం జరుగుతుందట. అలాగే ఎక్కువగా ఆకు కూరలు, పండ్లు తీసుకున్నానని చెప్పుకొచ్చింది. రోజూకు 150 నిమిషాల పాటు మోడరేట్, ఇంటెన్సిటీ కార్డియో చేయడం వల్ల సులభంగా బరువు తగ్గినట్లు తెలిపింది. నిపుణుల శిక్షణ లేకుండా ఈ కార్డియో వ్యాయమలు చేయడం వల్ల కండరాల నష్టం జరుగుతుందట. అలాగే ఎక్కువగా ఆకు కూరలు, పండ్లు తీసుకున్నానని చెప్పుకొచ్చింది. రోజూకు 150 నిమిషాల పాటు మోడరేట్, ఇంటెన్సిటీ కార్డియో చేయడం వల్ల సులభంగా బరువు తగ్గినట్లు తెలిపింది.





## అందంలో అప్సరస స్టన్నింగ్ లుక్స్‌తో
# చంపేస్తోన్న ప్రగ్యా

ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోషూట్లతో కుర్రకారుకు కునుకు లేకుండా చేస్తుంది ప్రగ్యా జైస్వాల్. అందంలో అప్సరస్.. ట్రెడిషన్ లుక్స్ లోనూ గ్లామర్ ఫోజులతో యూత్ కు మెంటలెక్కిస్తోంది ఈ వయ్యారి. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట తెగ వైరలవు తున్నాయి. కానీ ఈ అందానికి మాత్రం టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆఫర్స్ రావడం లేదు. ప్రగ్యా జైస్వాల్.. తెలుగు సినీప్రియులకు సుపరిచితమే. కంచె సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈ భామ.. ఆ తర్వాత ఆ స్థాయిలో హిట్టు అందుకోలేదు. ఆడపాదడపా చిత్రాల్లో నటిస్తూ జనాలకు దగ్గరయ్యింది. చాలా కాలం తర్వాత బాలకృష్ణ సరసన అఖండ చిత్రంలో మరో హిట్టు ఖాతాలో వేసుకుంది ఈ బ్యూటీ. ప్రగ్యా జైస్వాల్.. తెలుగు సినీప్రియులకు సుపరిచితమే. కంచె సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈ భామ.. ఆ తర్వాత ఆ స్థాయిలో హిట్టు అందుకోలేదు. ఆడపాదడపా చిత్రాల్లో నటిస్తూ జనాలకు దగ్గరయ్యింది. చాలా కాలం తర్వాత బాలకృష్ణ సరసన అఖండ చిత్రంలో మరో హిట్టు ఖాతాలో వేసుకుంది ఈ బ్యూటీ. అఖండ మూవీ తర్వాత ఈ బ్యూటీకి మళ్లీ నిరాశే ఎదురయ్యింది. తెలు గులో ప్రగ్యా అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. మరోవైపు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అందరిని అట్రాక్ట్ చేస్తుంది. తాజాగా బ్యూటీఫుల్ లెహంగాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లన ు మెస్మరైజ్ చేస్తున్నాయి. అఖండ మూవీ తర్వాత ఈ బ్యూటీకి మళ్లీ నిరాశే ఎదురయ్యింది. తెలుగులో ప్రగ్యా అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. మరోవైపు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అందరిని అట్రాక్ట్ చేస్తుంది. తాజాగా బ్యూటీఫుల్ లెహంగాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను మెస్మరైజ్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న టైసన్ నాయుడు చిత్రంలో నటిస్తుంది. అలాగే అఖండ 2లో అతిథిగా కనిపించే అవకాశం ఉందని టాక్. తెలుగులో అనేక చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీకి అంతగా గుర్తింపు రాలేదు. అలాగే ఇప్పటివరకు ఈ అమ్మడుకు సరైన బ్రేక్ సైతం రాలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ బెల్లంకొండ సాయి శ్రీనివాస్

# మాస్ జాతరతో రవితేజ మిషన్ స్టార్ట్



మాస్ మహారాజా రవితేజ మళ్లీ మాస్ ట్రాక్‌లోకి రావడానికి సిద్ధమయ్యాడు. ఈ నెల అక్టోబర్ 31న విడుదల కానున్న ఆయన 75వ చిత్రం 'మాస్ జాతర' తర్వాత వరుసగా మూడు కొత్త సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఒక్కో సినిమా వేర్వేరు జానర్‌లో ఉండటంతో, ఈసారి రవితేజ కెరీర్‌ను రీబూట్ చేసే సిరీస్ ఇదే అవుతుందని అభిమానులు నమ్ముతున్నారు. 'ధమాకా' తర్వాత మరోసారి శ్రీలీలతో జోడీ కట్టిన రవితేజ, ఈసారి కూడా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి రెడీ అవుతున్నారు. భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్లు మంచి రెస్పాన్స్ అందుకుంటున్నాయి. రవితేజ మార్క్ మాస్ యాక్షన్, ఎనర్జీతో కూడిన ఎంటర్‌టైనర్‌గా ఇది నిలిచే అవకాశం ఉంది. 'నేను శైలజ', 'రెడ్' వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటిస్తున్న 76వ సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇందులో ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్పెయిన్‌లో షూటింగ్ జరుగుతున్న ఈ చిత్రానికి మొదట 'అనార్కలి' అనే టైటిల్ పరిశీలించగా, చివరికి ఈ పేరునే ఫైనల్ చేసినట్లు సమాచారం. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతి 2026లో విడుదల కానుంది. 77వ ప్రాజెక్ట్ కోసం రవితేజ 'నిన్ను కోరి', 'మజిలీ', 'ఖుషీ' దర్శకుడు శివ నిర్వాణతో జట్టుకట్టనున్నారు. ఇది ఓ థ్రిల్లర్ డ్రామా జానర్‌లో తెరకెక్కనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రవితేజ తన వయసుకు తగ్గ సీరియస్, ఇంటెన్స్ పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. రవితేజ 78వ ప్రాజెక్ట్‌గా కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించే ఓ సూపర్ హీరో కాన్సెప్ట్ మూవీ ప్లాన్ చేశారు. 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో పేరు తెచ్చుకున్న కళ్యాణ్ శంకర్‌కు ఇది మరో డిఫరెంట్ ప్రాజెక్ట్ కానుంది. సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. అయితే రవితేజ నుండి రానున్న నాలుగు సినిమాలు నాలుగు డిఫరంట్ జానర్స్ లో రూపొందుతున్నాయి. 'మాస్ జాతర' %–% పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్, 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' %–

# వెట్రిమారన్ దర్శకత్వంలో 'శింబు' సినిమా




ప్రముఖ తమిళ దర్శకుడు వెట్రిమారన్, స్టార్ హీరో శిలంబరసన్ (శింబు) కాంబినేషన్‌లో ఒక సినిమా తెరకెక్కుతుందన్న విషయం తెలిసిందే. తమిళంలో 'అరసన్' గా రాబోతున్న ఈ చిత్రం తెలుగులో సామ్రాజ్యం పేరుతో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఇంట్రో ప్రోమోను చిత్రయూనిట్ విడుదల చేసింది. ఈ ప్రోమో చూస్తుంటే శింబు పాత్రను పరిచయం చేసినట్లు కనిపిస్తుంది. ఒక కేసులో భాగంగా అరెస్ట్ అయిన శింబు తాను ఎందుకు అరెస్ట్ అయ్యాడు అనేది మీడియా ముందు చెప్పే క్రమంలో ఈ సన్నివేశం సాగుతుంది. ముగ్గురిని హత్య చేసిన కేసులో నిందితుడిగా ఉన్న శింబును జడ్జి నువ్వు ఈ హత్య చేశావా అంటూ అడుగగా.. తనకి ఎలాంటి సంబంధం లేదంటూ శింబు చెబుతాడు. అనంతరం శింబు అసలు పాత్ర రివీల్ అవుతుంది. ఇక ఈ వీడియోను తెలుగులో అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ విడుదల చేశాడు. బ్యానర్‌పై ఈ సినిమాను కలైపులి ఎస్. థాను నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. తెలుగులో ఈ సినిమాను సురేష్ ప్రోడక్షన్స్ విడుదల చేయబోతుంది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567